FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :139 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ శుక్రవారం- 09 - జనవరి - 2026

## ఎయిర్‌ఇండియాకు 8ఏళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్




**ఎనిమిదేళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను అందుకున్న ఎయిర్ ఇండియా**

**రాబోయే కొద్ది రోజుల్లో భారత్?కు చేరనున్న విమానం**

ఢిల్లి : టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా ఎనిమిదేళ్ల విరామం తర్వాత తన తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను అందుకుంది. బోయింగ్ తయారు చేసిన 787-9 డ్రీమ్‌లైనర్ విమానం తాజాగా ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరింది. ఇది ఎయిర్ ఇండియాకు ఎనిమిదేళ్ల తర్వాత వచ్చిన తొలి డ్రీమ్‌లైనర్ కావడం విశేషం. అంతేకాదు 2022లో ప్రైవేటీకరణ అనంతరం ఎయిర్ ఇండియా తీసుకున్న తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్ కూడా ఇదే కావడం మరో విశేషం. అధికారుల సమాచారం ప్రకారం, అమెరికాలోని సియాటిల్ సమీపంలోని మిగతా..2లో

## మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



**బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారని ఆరోపణ**

**కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి**

**హైదరాబాద్ : మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మిగతా..2లో

## నిధులు మళ్లించిన కేఆర్ఎమ్‌బీ.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం



**తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ, తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదన్నారు.**

హైదరాబాద్, జనవరి 08: నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎమ్‌బీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మిగతా..2లో

## సీఎం రేవంత్‌తో హిమాచల్ ప్రదేశ్ మంత్రి భేటీ..
# విద్యా విధానంపై ఆరా..

- తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్ సమావేశమయ్యారు.
- రాష్ట్రంలో విద్యా విధానంపై ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను సీఎం రేవంత్‌ను అడిగి ఆయన తెలుసుకున్నారు.



హైదరాబాద్, జనవరి 08: ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో ఇవాళ(గురువారం) సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మల్లెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మిగతా..2లో

## దమ్మంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్
# కేటీఆర్ కు పొంగులేటి సవాల్

- నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్
- ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న వల్లే కాలేదని ఎద్దేవా
- మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని వ్యాఖ్య



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏపీ సిఎం చంద్రబాబుకు రహస్య ఒప్పందం...

**చంద్రబాబు స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను తాకట్టు పెట్టారు: జగన్**



అమరావతి/జనవరి 08(ఆకాంక్ష) : స్వలాభం కోసం ఎపి సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎంతటి ద్రోహమైనా చేస్తారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రాయలసీమకు, నెల్లూరుకు ఆ ప్రాజెక్టు సంజీవని వంటిదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎపి సిఎం చంద్రబాబుకు రహస్య ఒప్పందం ఉందని తెలుస్తోందని, చంద్రబాబు స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను తాకట్టు పెట్టారని విమర్శించారు. 800 అడుగులలోపే 2 టిఎంసిల నీళు తీసుకునేలా తెలంగాణలో పాలమూరు- రంగారెడ్డి మొదలు పెట్టారని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వెనుక గొప్ప ఆలోచన ఉందన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 8 టిఎంసిలు నీళ్లు అవుతుంటే ప్రాజెక్టు ఎప్పుడు నిండుతుందని, కిందున్న రాయలసీమ, నెల్లూరు పరిస్థితి ఏంటి? అని, ఈ విషయంలో చంద్రబాబు ఏ రోజైనా ఆలోచన చేశారా? అని జగన్ ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు 101 టిఎంసిల కేటాయింపు ఉన్నాయని, కానీ..20 ఏళ్లలో రెండు, మూడు సార్లే ఆ నీటిని తీసుకున్నామని గుర్తు చేశారు. ఇలాంటి చరిత్ర హీనులు దేశంలో ఉండరని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మాట్లాడుతున్నారని, చంద్రబాబు మౌనం వల్ల శ్రీశైలం భాగంలో తెలంగాణ ప్రాజెక్టులు చేపట్టిందని తెలియజేశారు. ఎస్ఎల్ బిసి 45 టిఎంసిలు తరలించేలా పనులు చేస్తున్నారని, 777 అడుగుల నుంచే ఎడమవైపు పవర్ హౌస్ ద్వారా 4టిఎంసి నీళ్లను తెలంగాణ ఖాళీ చేస్తోందని పేర్కొన్నారు. నీళ్లు లేకుండా మనం ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్రానికి, రాయలసీమ ప్రయోజనానికి విఘాతం కలిగించేలా చంద్రబాబు నిర్ణయాలు ఉన్నాయని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ వాస్తవాలు అందరికీ తెలియాలని, రాయలసీమ లిఫ్ట్ ను ఆపించాలని తెలంగాణ సిఎం ప్రకటించారని తెలియజేశారు. ఈ పరిస్థితిని చక్కబెట్టడం కోసం వైఎస్ హయాంలో చర్యలు తీసుకున్నామని, 800 అడుగుల్లోనే 3 టిఎంసిలు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల చేపట్టామని అన్నారు. అక్కడ కట్టింది రిజర్వాయర్ కాదు..స్టెబిలైజింగ్ రిజర్వాయర్ అని ఎపి ప్రజలకు నష్టం జరగకుండా చూడాల్సిన ధర్మం తమకు ఉందని జగన్ పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పేరుతో క్రెడిట్ చోరీ చేస్తున్నారని, ఎయిర్ పోర్టు పేరుతో భూ దోపిడీకి పాల్పడాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ హయాంలో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు వేగంగా జరగాలని చూశామని, మొదటి 15 వేల ఎకరాలని..తర్వాత 5 వేల ఎకరాలు కావాలన్నారని అన్నారు. 2,700 ఎకరాల భూసేకరణను తమ ప్రభుత్వంలోనే పూర్తి చేశామని, మూడు గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించామని అన్నారు. కేంద్రమంత్రి గడ్కరీ భోగాపురం తమ డ్రీమ్ ప్రాజెక్టు అని చెప్పారని, చంద్రబాబు, సివిల్ ఏవియేషన్ మంత్రి.. క్రెడిట్ చోరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారని దుష్ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు వచ్చేలోపు చంద్రబాబు అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయని అన్నారు. తమ హయాంలో తయారీ రంగంలో దేశంలోనే ఎపి ఐదో స్థానంలో ఉందని, చంద్రబాబు తప్పుడు ప్రచారాలను బద్ధలు చేస్తూ ఆర్ బిఐ నివేదిక ఇచ్చిందని తెలిపారు.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మంత్రులు కొండా సురేఖ, సీతక్క..
# బీఆర్ఎస్ అధినేత ఆత్మీయ పలకరింపు

- మేడారం జాతరకు ఆహ్వానం పలికేందుకు ఎర్రవెల్లికి చేరుకున్న మంత్రులు
- "బాగున్నారా అమ్మా" అని పలకరించిన కేసీఆర్
- మంత్రులకు అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో కేసీఆర్ సత్కారం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్కలను మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. తన నివాసానికి వచ్చిన మంత్రులను "బాగున్నారా అమ్మా" అని ఆయన అప్యాయంగా పలకరించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేసేందుకు మంత్రులు ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. వారిని ఆయన మర్యాద పూర్వకంగా పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. మంత్రులు కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను, ప్రసాదంను అందజేసి, మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న జాతరకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందును మంత్రులు స్వీకరించారు. అనంతరం వారు కేసీఆర్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్ద మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ స్వాగతం పలికారు.

## అమరావతి రెండో దశ భూసేకరణపై
# జగన్ విమర్శలు




- అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం
- తొలిదశ భూములనే అభివృద్ధి చేయలేదని విమర్శ
- 50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న
- చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ
- రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య

## మున్సిపల్ ఎన్నికల వేళ
# కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి.
- వారి ప్రచారాలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది.


వివరాలు 2లో..

హైదరాబాద్, జనవరి 08: రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

**అందుకోసమే ఈ భారీ సభలు..**

## జగన్ అవగాహన లేకుండా
# మాట్లాడుతున్నారు



2లో..

- అసత్య ప్రచారం చేస్తున్నారు: మంత్రి నారాయణ
- రాజధానిపై జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్
- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదన్న మంత్రి- రెండో విడత భూ సమీకరణకు అనూహ్య స్పందన

మొదటి పేజి తరువాయి

## మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

## జలాలు సముద్రం పాలైతే
## ఎవరికి ఉపయోగం - వాడుకుంటే మేలే కదా

అన్ని రకాల పంటలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులను కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకరంగం ఓ గేమ్ ఛేంజర్ అని ఈ రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. నీటి లభ్యత ఉంటే కొత్త పంటలు వేసుకోవచ్చు: సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా అని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. నీరు ఊరికే సముద్రం పాలవుతే ఎవరికీ ఉపయోగం ఉండదని, నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చని తెలిపారు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లవచ్చని స్పష్టం చేశారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలని తేల్చిచెప్పారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పిస్తే, తర్వాత అవే విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు. చీరాల టూరిజం హబ్?గా మారుతోందని పర్యాటక రంగాన్ని అక్కడ మరింత ప్రోత్సహించాలని సూచించారు.

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

అమరావతి : అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్‌తో హిమాచల్ ప్రదేశ్
## మంత్రి భేటీ.. విద్యా విధానంపై ఆరా..

మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. ఈ స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్:
## కేటీఆర్ కు పొంగులేటి సవాల్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పులేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.

## వాటికి అడ్డు చెప్పవద్దని
## ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది

నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

## వీధి కుక్కల వివాదంపై
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు?. వాటి బదులు పిల్లుల(ఝ్ం)ను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్లు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలను వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది. కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతం (ఐశీస్త్ర ఖీతీవవ)గా మార్చాలని గతంలో ఇచ్చిన

# జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాజధానిపై జగన్? చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ గట్టి కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని జగన్? స్వయంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని దుయ్యబట్టారు. వైస్సార్సీపీ హయాంలో కాంట్రాక్టర్లకూ డబ్బులు ఇవ్వలేదని తాము రాగానే రాజధాని పునర్నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. అమరావతిపై జగన్ విష ప్రచారం : జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారని, అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవని స్పష్టం చేశారు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. రాజధాని అమరావతిపై జగన్ విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి - మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పు'

'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడటం తప్పు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదు' - నారాయణ, మంత్రి జగన్? ఇలాగే వ్యవహరిస్తే 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయి : ఇలాగే వ్యవహరిస్తే ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని ఎద్దేవా చేశారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుందని, ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయని అన్నారు. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తవుతాయని, మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. జగన్? అమరావతి విషయంలో మాట మార్చాడు : రాజధాని విషయంలో జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటున్నారని, అధికారం కోల్పోయాక జగన్ రాజధానిపై మాట మార్చారని అన్నారు. అమరావతిపై తప్పుగా అర్థం చేసుకున్నట్లు ఓడిన తర్వాత జగన్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అమరావతి నదీగర్భంలో ఉందని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# ఎయిర్‌ఇండియాకు 8ఏళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్

మొదటి పేజి తరువాయి

బోయింగ్ ఎవెరెట్ ఫ్యాక్టరీలో జనవరి 7న ఈ విమానానికి సంబంధించిన టైటిల్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియను ఎయిర్ ఇండియా పూర్తి చేసింది. అనంతరం డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తనిఖీలు పూర్తైన తర్వాత, ఈ విమానం రాబోయే కొద్ది రోజుల్లో భారత్‌కు చేరుకోనుంది. ఈ కొత్త డ్రీమ్‌లైనర్ విమానం త్రీ క్లాస్ సీటింగ్ ఏర్పాటుతో రూపొందించారు. ఇందులో ఎకానమీ క్లాస్, ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ సీట్లు ఉన్నాయి. ఆధునిక ఇంటీరియర్స్, మెరుగైన ప్రయాణ అనుభూతి, ఇంధన సామర్థ్యం వంటి లక్షణాలతో ఈ విమానం ఎయిర్ ఇండియా దీర్ఘదూర అంతర్జాతీయ సేవలను మరింత బలోపేతం చేయనుంది. లైన్‌ఫిట్ అంటే? ఒక నిర్దిష్ట ఎయిర్‌లైన్ అవసరాలకు అనుగుణంగా తయారీ దశలోనే డిజైన్, సీటింగ్, ఇతర సదుపాయాలను అమర్చడం. ఈ విధంగా తయారైన విమానాలను లైన్‌ఫిట్ విమానాలుగా పిలుస్తారు. ఎయిర్ ఇండియా చివరిసారిగా ఇలాంటి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను 2017 అక్టోబర్‌లో అప్పట్లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సమయంలో పొందింది. అధికారుల వివరాల ప్రకారం, తాజా డ్రీమ్‌లైనర్ ఎయిర్ ఇండియాకు వచ్చిన తొలి వైడ్‌బాడీ విమానం. అలాగే, 2023లో బోయింగ్‌కు ఇచ్చిన 220 విమానాల ఆర్డర్‌లో ఇది 52వ డెలివరీగా నిలిచింది. అదే సమయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఇప్పటికే 51 బోయింగ్ 737-8 న్యారోబాడీ విమానాలను అందుకుంది. ఇందులో డిసెంబర్ చివర్లో చేరిన తొలి లైన్‌ఫిట్ విమానం కూడా ఉంది.

### విమాన సర్వీసుల విస్తరణపై భారీ ప్రణాళికలు

టాటా గ్రూప్ 2022 జనవరిలో ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న తర్వాత, విమాన సర్వీసుల విస్తరణపై భారీ ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ఎయిర్ ఇండియా 350 ఎయిర్‌బస్ విమానాలు, 220 బోయింగ్ విమానాలకు ఆర్డర్ ఇచ్చింది. ఎయిర్‌బస్ ఆర్డర్‌లో భాగంగా ఇప్పటికే ఆరు ఏ350 విమానాలు ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరాయి.

### మొత్తం 300కుపైగా విమానాలు

ప్రస్తుతం ఎయిర్ ఇండియాకు ఇప్పటికే 26 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్లు, విలీనమైన విస్తారా నుంచి వచ్చిన ఆరు బోయింగ్ 787-9 విమానాలు ఉన్నాయి. తాజా డెలివరీతో డ్రీమ్‌లైనర్ ఫ్లీట్ మరింత బలపడనుంది. మొత్తం ఎయిర్ ఇండియా గ్రూప్ వద్ద ప్రస్తుతం 300కు




పైగా విమానాలు ఉన్నాయి. వీటిలో సుమారు 185 విమానాలు ఎయిర్ ఇండియాకు, మిగిలినవి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందినవిగా ఉన్నాయి.

2026 నాటికి మళ్లీ సేవల్లోకి!

ఇదిలా ఉండగా, పాత తరం డ్రీమ్‌లైనర్ విమానాలకు కూడా ఎయిర్ ఇండియా మెరుగుదలలు చేపడుతోంది. రిఫ్రెష్ చేసిన ఇంటీరియర్స్‌తో మరో డజను లెగసీ డ్రీమ్‌లైనర్ విమానాలు 2026 నాటికి మళ్లీ సేవల్లోకి రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ పరిణామాలన్నీ ఎయిర్ ఇండియా గ్లోబల్ స్థాయిలో తిరిగి తన స్థానాన్ని బలోపేతం చేసుకునే దిశగా సాగుతున్న కీలక అడుగుగా నిపుణులు ఇప్పుడు భావిస్తున్నారు.

# నిధులు మళ్లించిన కేఆర్ఎంబీ.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి



ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, 2016లో జరిగిన కేఆర్ఎంబీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఖ=వీదీ నిర్ణయం ధిక్కరిస్తూ టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఖ=వీదీ.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదంటూ హరీశ్ రావు ఈ సందర్భంగా పెదవి విరిచారు. సబ్ జ్యూడీస్ అని సాకులు చెప్పే కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పోలవరం-నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# దేశాధినేతలనూ ఎత్తుకెళ్తున్న అమెరికా



రాత్రికి రాత్రి మనుషులు మాయం కావడం ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లో సర్వ సాధారణ విషయం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పోలీసులు రాత్రికి రాత్రే మనుషులను ఎత్తుకెళ్లేవాళ్లు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చట్టబద్ధమైన పోలీసులు చట్ట వ్యతిరేకంగా ఎత్తుకెళ్తే విచిత్రంగా అనిపించేది. ఒక్క తెలంగాణ అనే కాదు అన్ని రాష్ట్రాల్లో పోలీసులు ఇప్పుడు ఇలా మనుషలను ఎత్తుకెళ్లడం మాములు విషయంగా మారింది. వెనిజులా అధ్యక్షుడు, వారి భార్యను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు వారి సైన్యం ఇలా ఎత్తుకెళ్లడం ఈ కాలం నాటి వింతే. సార్వభౌమత్వం కలిగిన ఒక దేశాధ్యక్షుడిని మరో దేశాధ్యక్షుడు ఇలా ఎత్తుకెళ్లడం నాగరిక ప్రపంచంలో అరుదు. 'కర్ర ఉన్నవాడిదే బర్రె' అని అమెరికా పాలకులు నిరూపిస్తున్నారు. నోబెల్ శాంతి కోసం తనకన్నా మించిన వారు లేరని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకున్నారు. నోబెల్‌కు అర్హత ఉందని చెప్పుకొన్న పాలకుడు అచ్చం బందిపోటు దాడిలా ఒక దేశంపై బలగాలతో విరుచుకుపడి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడిని, అతని భార్యను అమానుషంగా తమ దేశానికి ఎత్తుకువెళ్లాడు. వెనిజులా అధ్యక్షుడు భారీ ఎత్తున ప్రమాదకర మాదక ద్రవ్యాలను అమెరికాకు చేరవేస్తున్నారనేది అమెరికా ఆరోపణ. ఈ ఆరోపణల్లో నిజానిజాలు అమెరికాకే తెలియాలి. ఒకవేళ నిజమనుకున్నా తమ దేశంలోకి మాదక ద్రవ్యాలు రాకుండా అమెరికా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవచ్చు. దేశంలోకి మాదక ద్రవ్యాలు తీసుకువస్తున్న వారిని కఠినంగా శిక్షించి అడ్డుకట్ట వేయవ చ్చు. అంతేకానీ, ఒక దేశాధ్యక్షుడిని ఏ విధంగా కిడ్నప్ చేస్తా రు. మాది శక్తివంతమైన దేశం కాబట్టి ప్రపంచం లో ఎక్కడైనా ఏమైనా చేస్తామని బెదిరించడమే. ఒకరకంగా ఇది ఇస్లామిక్ టెర్రరిజం లాంటిదే. తమకు నచ్చకపోతే ప్రపంచంలో ఎక్కడైనా విధ్వంసం సృష్టిస్తామనే టెర్రరిస్టుల ప్రకటనకు, అమెరికా వ్యవహార తేడా లేదు. ప్రపంచంలో అత్యధికంగా క్రూడాయిల్ నిల్వలు ఉన్న దేశం వెనిజులా. సాధారణంగా క్రూడాయిల్ ఉన్న దేశాలు అంటే సౌదీ అరేబియా పేరు మొదట గుర్తుకువస్తుంది. కానీ, సౌదీ అరేబియా కన్నా వెనిజులా దేశంలోనే క్రూడాయిల్ నిల్వలు ఎక్కువ. వెనిజులాలో 3003 బిలియన్ బారెల్స్ క్రూడాయిల్ నిల్వలున్నాయి. ఇది ప్రపంచం మొత్తం క్రూడాయిల్ నిల్వల్లో 17 శాతంపైనే. సౌదీ అరేబియాలో 267 బిలియన్ బారెల్స్, ఇరాన్‌లో 267 బిలియన్ బారెల్స్, కెనడాలో 163, ఇరాక్‌లో 145 బిలియన్ బారెల్స్ క్రూడాయిల్ నిల్వలున్నాయి. వెనిజులాపై అమెరికా కన్ను పడటానికి ఆ దేశంలోని క్రూడాయిల్ నిల్వలే ప్రధాన కారణం. ఇరాక్ జీవాయుధాలు కలిగి ఉన్నదని, వీటివల్ల ప్రపంచానికి ముప్పు అని అమెరికా ప్రకటించి ఇరాక్‌పై దాడిచేసి నేలమాళిగలో దాగిన సద్దాం హుస్సేన్‌ను అమెరికా సైన్యం పట్టుకొని హత్య చేసింది. ఆ తర్వాత ఇరాక్‌లో జీవాయుధాలు దొరికాయా? అంటే ఏమీ దొరకలేదు. ఒకవేళ నిజంగానే అమెరికాను భయపెట్టే స్థాయిలో సద్దాం హుస్సేన్ తమ దేశంలో జీవాయుధాలు పెట్టుకొని ఉంటే అమెరికా తమ దేశంపై దాడి చేసినప్పుడు నేలమాళిగలో ఎం దుకు దాగుంటాడు. అమెరికాపై ఆ జీవాయుధాలు ప్రయోగించేవాడు కదా? ఆయిల్‌పై పెత్తనం కోసం ఇరాక్‌పై దాడి చేసేందుకు జీవాయుధాలు అనేది ఒక సాకు మాత్రమే. ఇప్పు డు వెనిజులాపైనా కుంటిసాకులే చెప్తున్నారు. ప్రపంచంలో మరో దేశం ఇలా చేయలేదు, మేం కాబట్టి చేశాం అని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నారు. ప్రస్తుతానికి వెనిజులాను అమెరికానే పాలిస్తుందని, ఆ దేశంలోని చమురు వ్యాపారాన్ని అమెరికా కంపెనీలు నిర్వహిస్తాయని ట్రంప్ ప్రకటించారు. క్రూడాయిల్ కోసమే ఈ దాడులని ట్రంప్ చెప్పకనే చెప్పారు. క్రూడాయిల్ నిల్వలు భారీగా ఉన్న అన్ని దేశాలపై అమెరికా ఏదో రకంగా పెత్తనం చెలాయిస్తున్నది. తమ మాట వినకపోతే ఆ దేశ పాలకులను కిడ్నాప్ చేస్తారు, ఆ దేశాన్ని అస్తవ్యస్తం చేయడానికి అమెరికా ఏ మాత్రం వెనుకాడదు. అలా అని క్రూడాయిల్ ఉన్న ఇస్లామిక్ దేశాలన్నీ గొప్ప ప్రజాస్వామిక దేశాలు, అమెరికా మాత్రమే రౌడీ పాలకుల దేశమని చెప్పలేం. అశ్వ బలమే ప్రధాన బలంగా ఉన్న కాలంలో ఇండియాతో సహా అనేక దేశాలపై ముస్లిం పాలకులు దాడులు చేసి, సంపద దోచుకోవడంతో పాటు అధికార బలంతో బలవంతంగా మత మార్పిడి చేశారు. చివరికి టెర్రరిజం ద్వారా ప్రపంచంపై పెత్తనానికి ఇస్లామిక్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. దీనిలో ఎక్కువగా నష్టపోయింది ఇండియానే. అప్పటివరకు టెర్రరిజంను ఇండియా సమస్యగా చూశారు. ట్విన్ టవర్స్‌పై విమాన దాడి తర్వాత టెర్రరిజాన్ని ప్రపంచ సమస్యగా చూస్తున్నారు. అశ్వాల స్థానంలో ఆయుధాలు వచ్చినప్పుడు ఆయుధ సంపద ఉన్న దేశాలది పైచేయి అయింది. తన ఆయుధ సంపద ద్వారా అమెరికా ప్రపంచం మీద ఆధిపత్యం చెలాయిస్తున్నది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి నియమ నిబంధనలు టెర్రరిస్టులు పట్టించుకోరు, అమెరికా పట్టించుకోదు. వెనిజులాపై అమెరికా దాడిచేసి ఆ దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేయడంపై రష్యా, చైనా వంటి దేశాలు ఖండించాయి. ఇండియా మౌనంగానే ఉంది. ఇప్పుడు ప్రపంచంలో అన్ని దేశాలు తమ ప్రయోజనం తాము చేసుకుంటున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ మహా నగరాన్ని నలుగురైదుగురు పేరు మోసిన రౌడీలు అనధికారికంగా పాలించేవారు. సాధారణ పౌరులకు తమ కుటుంబ సమస్యలు తమకుంటాయి. మనకెందుకులే అని మౌనంగా ఉంటారు. ఈ మౌనం వల్లనే రౌడీల హవా సాగేది. బస్తీల్లో రౌడీలకు భయపడినట్టుగా ఇప్పుడు అమెరికా దాదాగిరి విషయంలో మనకెందుకు అని అన్ని దేశాలు తమ ప్రయోజనాలు తాము చూసుకుంటున్నాయి. నూతన సంవత్సరంలో పరిణామాలు చూస్తుంటే మరింత ప్రమాదం వైపు ప్రపంచం పయనిస్తున్నదనిపిస్తున్నది. అన్నీ మంచి శకునములు అనిపించడంతో కొత్త సంవత్సరం మొదటి రోజు అన్ని దేశాల స్టాక్ మార్కెట్ ఇండెక్స్‌లు దూసుకువెళ్లాయి. మన నిఫ్టీ ఏకంగా కొత్త రికార్డు సృష్టించింది. వెనిజులా ఉదంతంతో పరిణామాలు తారుమారు అయాయి

# సంపాదకీయం

## అమెరికా అధర్మానికి అంతెక్కడ

బలప్రయోగం, బెదిరింపుల ద్వారా వెనెజువెలా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేందుకు లేదా ఆ దేశంపై పెత్తనం చెలాయించేందుకు ఏ సభ్యదేశానికైనా హక్కు ఉందా? అనేదే భద్రతామండలి ముందు ప్రస్తుతం ఉన్న అంశం. ఇది ఐక్యరాజ్యసమితి అధికారపత్రం (చార్టర్)లోని సెక్షన్ 4తో నేరుగా ముడివడివుంది. ప్రపంచ దేశాల ప్రాదేశిక సమగ్రత, రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా బలప్రయోగం లేదా బెదిరింపులకు పాల్పడడాన్ని ఆ నిబంధన నిషేధించింది. ఆ నియమాన్ని సమర్థించి, స్థిరపరచడమా లేక ఉపేక్షించి వదిలివేయడమా అనే విషయమై భద్రతా మండలి నిక్కచ్చిగా నిర్ణయం తీసుకోవాలి. ఆ నిబంధనను ధ్రువీకరించని పక్షంలో తీవ్రమైన పర్యవసానాలు సంభవిస్తాయి. 1947 నుంచి ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో తమకు ప్రతికూలంగా ఉన్న ప్రభుత్వాలను మార్చివేసి, సానుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు అమెరికా పదేపదే బలప్రయోగం, రహస్య చర్య, రాజకీయ కౌటిల్యానికి పాల్పడింది. 1947ఉ89 సంవత్సరాల మధ్య వివిధ దేశాలలో ప్రభుత్వాల మార్పునకు అమెరికా 70 సార్లు ప్రయత్నించిందని రాజనీతిశాస్త్ర విదుషీమణి ాఉఅసంవవఎ ా' =శీబతీసెవ 2018లో తన పరిశోధనగ్రంథం 'జశీజవత్ =వస్త్రఅఎవ జష్ట్రుఅస్త్రవ'లో విపులంగా వెల్లడించారు. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన అనంతరం కూడా ఈ అధర్మ కార్యకలాపాలను అమెరికా కొనసాగించింది. భద్రతా మండలి అనుమతి, ఆమోదం లేకుండానే అమెరికా 1989 నుంచి ఇరాక్ (2003), లిబియా (2011), సిరియా (2011) నుంచి, హొండురాస్ (2009), ఉక్రెయిన్ (2014), వెనెజువెలా (2002 నుంచి)తో సహా వివిధ దేశాలలో వ్యతిరేక ప్రభుత్వాలను కూల్చివేసి, అనుకూల పాలకులను అధికారానికి తీసుకువచ్చేందుకు పూనుకుని చాలా వరకు సఫలమయింది. ఇందుకు అమెరికా సువ్యవస్థిత పద్ధతులను అనుసరించింది. బాహాట యుద్ధం, రహస్య గూఢచార కార్యకలాపాలు, అశాంతిని రగుల్కొల్పడం, సాయుధ బృందాలకు మద్దతు ఇవ్వడం, మాధ్యమాలను ఉపయోగించుకోవడం, సైనిక, పౌర అధికారులకు లంచాలు ఇవ్వడం, ప్రతికూల నేతలను హతమార్చడం, ఫాల్స్‌ఫ్లాగ్ కార్యకలాపాలు (యుద్ధానికి సాకులు సృష్టించడం, ప్రత్యర్థి నేతలను అప్రతిష్ఠ పాలుచేయడం, ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా రూపొందించడం మొదలైనవి), ఆర్థికవ్యవస్థను కుదేలుపరచడం మొదలైనవి ఆ పద్ధతులలో కొన్ని. ఈ అధర్మ చరిత్ర అంతా సవివరంగా లిఖితమై ఉంది. ఐక్యరాజ్యసమితి అధికార పత్రం నిర్దేశాలకు ఇవన్నీ పూర్తిగా విరుద్ధమైనవి. ప్రపంచవ్యాప్తంగా పలుదేశాలలో కొనసాగుతున్న హింసాకాండలు, సంఘర్షణలు, రాజకీయ అస్థిరత, ప్రజల బతుకులు బుగ్గిపాలు కావడం మొదలైన బాధాకర పరిణామాలన్నీ అమెరికా పాల్పడిన, పాల్పడుతోన్న ఆ అధర్మ చర్యల ఫలితాలే. వెనెజువెలా విషయంలో ఇటీవల అమెరికా వ్యవహరించిన తీరుతెన్నుల చరిత్ర అందరికీ తెలిసిందే. ఏప్రిల్ 2002లో వెనెజువెలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు గురించి అమెరికాకు ముందుస్తుగా తెలుసు. ఆ చర్యను పూర్తిగా ఆమోదించింది కూడా. 2010 దశకంలో, ముఖ్యంగా 2014లో ప్రభుత్వ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు నిర్వహించిన పౌర సమాజ బృందాలకు ఆర్థిక అండదండలు పుష్కలంగా అందించింది. ఆ నిరసనకారులపై వెనెజువెలా ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకున్నప్పుడు అమెరికా దానిపై అనేక ఆంక్షలు విధించింది. 2017లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశాల సందర్భంగా లాటిన్ అమెరికా నాయకులకు ఇచ్చిన ఒక విందు సందర్భంగాఉ వెనెజువెలాలో ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకై ఆ దేశాన్ని దురాక్రమించే ప్రతిపాదన గురించి నాటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా చర్చించారు. 2017 నుంచి 2020 వరకు వెనెజువెలా ప్రభుత్వరంగ చమురు సంస్థపై అమెరికా విస్తృత ఆంక్షలు విధించింది. 2016ఉ20 సంవత్సరాల మధ్య వెనెజువెలాలో చమురు ఉత్పత్తి 75 శాతం మేరకు పడిపోయింది. నిజమైన తలసరి జీడీపీ 62 శాతం మేరకు తగ్గిపోయింది. అమెరికా ఏకపక్షంగా వెనెజువెలాకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ చర్యలను ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ పలుమార్లు ఖండించింది. 2019 జనవరి 23న వెనెజువెలా 'తాత్కాలిక అధ్యక్షుడు'గా జువాన్ గువాయిడోను అమెరికా ఏకపక్షంగా గుర్తించింది. ఆ తరువాత అయిదురోజులకు ఆ దేశంలో 700 కోట్ల డాలర్ల సార్వభౌమిక ఆస్తులను అమెరికా స్తంభింప చేసి, తాను గుర్తించిన తాత్కాలిక అధ్యక్షుడికి నిర్దిష్ట ఆస్తులపై అధికారాలు కల్పించింది. వెనెజువెలాకు వ్యతిరేకంగా అమెరికా అటువంటి కార్యకలాపాలకు రెండుదశాబ్దాలకు పైగా నిర్విరామంగా పాల్పడింది. అమెరికా ప్రపంచవ్యాప్తంగా దుందుడుకు విధానాలనే అనుసరిస్తోంది. గత ఏడాది ఏడు దేశాలపై బాంబు దాడులు నిర్వహించింది. వాటిలో ఏ ఒక్కదానికీ భద్రతామండలి అనుమతి లేదు. ఐక్యరాజ్యసమితి నియమ నిబంధనల ప్రకారం అవేవీ ఆత్మరక్షణకు నిర్వహించిన దాడులు కావు. గత నెలలో అధ్యక్షుడు ట్రంప్ ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు అయిన కొలంబియా, డెన్మార్క్, ఇరాన్, మెక్సికో, నైజీరియా మొదలైన దేశాలపై యుద్ధ చర్యలకు పూనుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వెనెజువెలా కూడా ఆ హెచ్చరికల లక్ష్యంగా ఉంది. వెనెజువెలాపై అమెరికా జరిపిన దాడి, కొనసాగుతున్న నావికా దిగ్బంధనం స్వేచ్ఛకు దోహదం చేస్తుందా లేదా అణచివేతకు దారితీస్తుందా అనే విషయాన్ని మదింపు చేయాలని భద్రతా మండలి సభ్యదేశాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. అంతర్జాతీయ చట్టాన్ని కాపాడేందుకు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను సంరక్షించేందుకు పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత అంతర్జాతీయ చట్టం (సార్వభౌమ రాజ్యాలు,

## సంక్లిష్ట ప్రక్రియే అసలు సమస్య!

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) అనంతరం మొన్న విడుదలైన ముసాయిదాలో 12.55 కోట్ల మంది ఓటర్లే ఉన్నారు. ఆ జాబితాలో 2.89 కోట్ల ఓటర్ల పేర్లు పక్కకుపోయాయి. 'సర్' ప్రక్రియలోని సంక్లిష్టతల కారణంగా చాలామంది అర్హుల పేర్లు తొలగిపోయాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఎలా స్పందిస్తుందో చూడాలి. వలస పాలనలో ఏ హక్కులూ లేక అణగారిపోయిన భారతీయులకు ప్రజాస్వామ్యం సార్వత్రిక ఓటు హక్కును ప్రసాదించింది. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమం రాక మునుపు దేశవాసుల్లో అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయడానికి ప్రాధాన్యమిచ్చారు. ఫొటో గుర్తింపు కార్డులు లేకున్నా ఓటరు జాబితాలో పేరుంటే చాలు, వేరే ఏదైనా గుర్తింపు పత్రం సాయంతో ఓటు వేసే వెసులుబాటు కల్పించారు. దేశంలో దీర్ఘకాలం నివసించి భారతీయ పౌరసత్వం పొందినవారు తప్ప, విదేశీయులెవరూ ఓటు వేసేందుకు వీలుండేది కాదు. మొత్తమ్మీద భారతీయ పౌరులందరికీ ఓటుహక్కు ఉండేది. సార్వత్రిక ఓటు హక్కు పరమార్థమిదే. కానీ, 'సర్' కార్యక్రమం ఇప్పుడు దానికి గండికొడుతోంది. 'సర్' పేరిట జరుగుతున్నది సవరణ కాదు- యావత్ ఓటరు జాబితాలను తిరగరాయడం. మరణించిన ఓటర్ల పేర్లను, వేరే ప్రాంతాలకు శాశ్వతంగా వలసపోయినవారిని, నకిలీ ఓటర్లను తొలగించడం 'సర్' ఉద్దేశమని ఎన్నికల కమిషన్ చెబుతున్నా, వాస్తవం దానికి భిన్నంగా ఉంటోంది.

### అంతా గందరగోళం

ఉత్తర్‌ప్రదేశ్‌లో వయోజనుల సంఖ్య 16.1 కోట్లు. రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) రాష్ట్రంలోని పల్లెల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేసి ఓటరు జాబితాల సవరణ పూర్తి చేశారు. సవరించిన జాబితాలో మొత్తం గ్రామీణ ఓటర్ల సంఖ్య 12.7కోట్లుగా లెక్కతేలింది. ఇప్పుడు ఎన్నికల సంఘం చేపట్టిన 'సర్'లో భాగంగా యూపీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మొత్తం 15.44 కోట్ల మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు ఇచ్చి పూర్తిచేయమని కోరారు. వారిలో 12.6 కోట్లమందే ఫారాలు నింపి ఇచ్చారు. అధికారులు మొన్న విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 12.55 కోట్ల మంది ఉన్నారు. అంటే, 'సర్' ప్రక్రియ పూర్తయ్యాక రాష్ట్రం మొత్తమ్మీద ఓటర్లుగా ఖరారైనవారి సంఖ్య పంచాయతీ ఎన్నికల కోసం గుర్తించిన 12.7కోట్ల గ్రామీణ ఓటర్లకన్నా తక్కువన్నమాట! కొన్ని వర్గాల ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలను బీఎల్‌వోలకు సమర్పించకపోవడమే ఈ వ్యత్యాసానికి కారణం. ఎన్యూమరేషన్ పత్రాలను కొందరు ఆన్‌లైన్‌లో సమర్పించారు. ఇది చాలా క్లిష్టమైన వ్యవహారం. ఈ పద్ధతిలో ఓటరు మొబైల్ ఫోన్‌నంబర్‌ను ఆధార్, ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డు(ఎపిక్)లతో అనుసంధానించాలి. ఆ రెండింటిలో పేర్లు ఒకే విధంగా ఉండాలి. అసలు ఇక్కడ ఆధార్ నంబర్ ఎందుకివ్వాలనే ప్రశ్న తలెత్తుతుంది. ఎన్యూమరేషన్ పత్రాలను చేతిరాతతో నింపేటప్పుడు ఆధార్ నంబర్ లేకపోయినా ఫర్వాలేదు.



ఆన్‌లైన్‌లో ఈ విధానం లేదు. ఓటరు ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ స్థితిని తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌ను మళ్లీ తెరిచినప్పుడు మరోసారి కొత్త ఫారాన్ని నింపాలనే సందేశం కనిపిస్తోంది. ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్‌వోలకు సమర్పించి, అవి అప్‌లోడ్ అయిన సందర్భాల్లో మీ ఫారాలను ఇప్పటికే సమర్పించారనే సందేశం వస్తోంది. ఆన్‌లైన్‌లో ఫారాలను సమర్పించినవారికి మాత్రం అలాంటిది రావడంలేదు. దీని గురించి నిరుడు డిసెంబరులో ఫిర్యాదు అందినా ఎన్నికల సంఘం స్పందించలేదు. ఫొటో గుర్తింపు కార్డు ఉన్న ఓటర్లు తమ 'ఎపిక్' స్థితి గురించి ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో వెతికితే 'ఎలాంటి ఫలితం లభించలేద'న్న సమాధానం వస్తోంది. బహుశా వారి పేర్లను ఉద్దేశపూర్వకంగా లేదా అనుకోకుండా తొలగించి ఉండవచ్చు. నిజమైన ఎపిక్ కార్డు ఉన్నవారి పేర్లు ఓటరు జాబితాలో ఉండాలి కదా! వారికి ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వనందువల్ల తాజా ముసాయిదా జాబితాలో పేర్లు కనిపించని దుస్థితి నెలకొంది.

### రెండు పద్ధతులెందుకు?

కొందరు ఓటర్లకు ఎపిక్ కార్డులు లేకపోయినా 2002-2003 నాటి 'సర్' జాబితాలలో వారి పేర్లు, లేదా వారి తల్లిదండ్రులూ తాతానానమ్మల పేర్లు ఉన్నవారిది మరో బాధ! అలాంటి వారందరూ ఈసీ పౌరసత్వ పరీక్షలో నెగ్గాల్సి ఉంటుంది. కానీ, వారికి ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదు కాబట్టి, వారి పేర్లూ సవరించిన ఓటరు జాబితాలలో కనిపించే అవకాశం లేదు. మరికొందరు ఓటర్ల పేర్లు ప్రస్తుత జాబితాలలో ఉన్నా, ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టు వల్ల ప్రభుత్వం వారిని వేరే చోటికి తరలించి ఉంటే కొత్త చిక్కు వచ్చిపడుతుంది. ఉదాహరణకు లఖ్‌నవూలోని అక్బర్‌నగర్ ప్రాంతవాసులను వేరే చోటికి తరలించగా, వారు కొత్త నియోజకవర్గంలోకి వస్తారంటూ బీఎల్‌వో ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వలేదు. అందువల్ల వారి పేర్లూ అదృశ్యమయ్యాయి. వారికి ఎన్యూమరేషన్ ఫారాలతోపాటు చిరునామా మార్పును ప్రకటించడానికి ఫారం 8ని కూడా ఇచ్చి ఉంటే ఈ దుస్థితి తలెత్తేది కాదు. పేర్లు గల్లంతైన ఓటర్లకు కొత్తగా నమోదు చేయించుకోవడానికి 6వ నంబరు ఫారాన్ని ఇవ్వబోతున్నారు. ఆ ఫారాన్ని నింపేటప్పుడు తాము గత జాబితాలలో లేమని చెప్పాల్సి వస్తుంది. 'సర్' వల్ల ఓటరు జాబితాల నుంచి అదృశ్యమైన అర్హులు అసలు ఎప్పటికైనా ఓటర్లుగా గుర్తింపు పొందగలుగుతారా అనే సందేహం వస్తోంది. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్లను నమోదు చేయాల్సింది పోయి, 'సర్' పేరుతో ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలనడం వల్ల ఎంతో మంది ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి తలెత్తింది. అసలు ఉత్తర్‌ప్రదేశ్‌లో పంచాయతీలకు, విధాన సభ ఎన్నికలకు ఓటర్ల జాబితాలను సవరించడానికి రెండు వేర్వేరు పద్ధతులను అనుసరించడమెందుకనే ప్రశ్న వస్తోంది. మొత్తమ్మీద 'సర్' ప్రక్రియ సార్వత్రిక ఓటు హక్కుకు భంగం కలిగిస్తోంది.

## అమెరికా.. అహంకారం!

వెనిజులాపై అమెరికా దుశ్చర్య.. ప్రపంచం మొత్తాన్ని కుదిపేసింది. దేశాలకు భద్రత ఉందా? బలం ఉన్నోడిదే రాజ్యం అన్న మాటను ఈ ఘటన అక్షరాలా నిజం చేసింది. ప్రజలు ఎన్నుకున్న ఒక దేశాధ్యక్షుడిని రాత్రికి రాత్రి మరో దేశం సైనికులు వచ్చి ఎత్తుకెళ్తే ప్రశ్నించే నాథుడే లేకపోవడం సామాన్య ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అగ్రరాజ్యంగా చెప్పుకుంటున్న అమెరికా వ్యవహరించిన తీరు ఓ వీధి రౌడీలా ఉండటాన్ని సామాన్యుడి నుంచి దేశాధ్యక్షుల వరకూ ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు.

ఉద్యమ సంఘాలతోనే సమస్యల పరిష్కారం

200 ఏళ్ల క్రితం అమెరికా ఐదో అధ్యక్షుడు జేమ్స్ మన్రో తెచ్చిన సిద్ధాంతం ప్రకారం లాటిన్ అమెరికాలో మరే యూరప్ దేశం ఆక్రమణను సహించబోమని ప్రకటించగా.. అనేకమంది అమెరికా అధ్యక్షులు ఆ వ్యాఖ్యలను వక్రీకరిస్తూనే ఉన్నారు. ఆ జాబితాలో ట్రంప్ కూడా చేరారు. అందుకే మన్రో సిద్ధాంతాన్ని వక్రీకరించిన తీరును ఎండగడుతూ వెనిజులాపై ట్రంప్ ప్రతాపాన్ని అమెరికా పత్రికలు డోన్ రో థియరీ అని వ్యాఖ్యానిస్తున్నాయి.

కూటములే ప్రత్యామ్నాయం

'ఖండిస్తున్నాం' అనే మాట తప్ప ఐక్యరాజ్యసమితి ఈ విషయంలో మరే చర్య తీసుకోకపోవడం బలమున్నోడిదే రాజ్యం అన్న సత్యాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నది. ఐరాస, నాటో వంటి కూటములు ఇటువంటి దుశ్చర్యలను అడ్డుకోకపోతే వీటి మనుగడకు అర్థం ఏమున్నది? ఇంతకాలం ఆపత్కాల సమయంలో ఆదుకుంటాయని అనుకున్న వ్యవస్థల దుస్థితిని చూస్తున్న దేశాలు.. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడుతున్నాయి. ఐరాస, నాటో విఫలమవుతున్న తీరును గమనిస్తున్న ఈయూ, బ్రిక్స్, ఎస్సీవో, క్వాడ్, ఆకస్ వంటి కూటములు.. ఆసియాన్, ఆఫ్రికన్ యూనియన్, ఓపెక్ వంటి సమూహాలు తమ స్వయంప్రతిపత్తిని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఐరాస, నాటో నుంచి బయటపడేందుకు సిద్ధమవుతున్నాయి.

ఆ దేశ గౌరవం మాటేమిటి?

అమెరికా అగ్రరాజ్యమే అయినా తమ దేశాధ్యక్షుడిని చేతులకు సంకెళ్లు వేసి తీసుకెళ్తున్న దృశ్యాలను వెనిజులా ప్రజలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఎవడిచ్చాడు నీకీ ఈ అధికారం? అని ట్రంప్ దుస్సాహసంపై మండిపడుతున్నారు. దాడికి వంద కాదు.. లక్ష కారణాలు చెప్పినా ట్రంప్ చేసిన పనిని వెనిజులా పౌరులెవరూ ఆమోదించలేరు. అమెరికా తీరును వీధివీధినా ఎండగడుతూ జరుగుతున్న పోరాటాలే ఇందుకు నిదర్శనం. 'ఈ రోజు మా దేశానికి పట్టిన గతే రేపు మీకు పట్టవచ్చు' అని వెనిజులా రక్షణ శాఖ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ చేసిన వ్యాఖ్యలు స్వాభిమానం ఉన్న ప్రతి మనిషి గుండెను తూటాలా తాకాయి.

దాడి వెనుక వాస్తవాలు

వెనిజులాపై దాడికి డ్రగ్స్ మాత్రమే కారణమా? అంటే ఏమాత్రం కాదు. ముఖ్యంగా చమురు, బంగారం నిల్వలు అసలు విషయం. అందుకే మదురో కిడ్నాప్ తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడిన మొదటి ఇంటర్వ్యూలోనే వెనిజులాలో అమెరికా చమురు కంపెనీలు తమ వాటాను దక్కించుకుంటాయని వెల్లడించారు. గత అధ్యక్షుడు హ్యూగో చావెజ్ రద్దు చేసిన అమెరికా చమురు కంపెనీల



కాంట్రాక్టులన్నీ ఇప్పుడు కొనసాగుతాయని ఏకపక్షంగా ప్రకటించారు. అందుకే తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రమాణం చేసిన డెల్సీ రోడ్రిగెజ్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. చమురు విషయంలో ఏదైనా తిరకాసు వస్తే మదురోకన్నా భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆమెకు వార్నింగ్ ఇచ్చారు. ఇకమీదట వెనిజులాలోని సహజవనరుల పెత్తనం మొత్తం అమెరికా చేతుల్లోకి పోనున్నదా? ఆ దేశ ప్రజలు దీనిని ఆమోదిస్తారా? ఎదురుతిరిగి అగ్రరాజ్యానికి ఓటమి రుచిచూపిస్తారా? అన్నది వేచి చూడాలి.

గ్రీన్‌ల్యాండ్‌పై కన్ను

వెనిజులాపై జులుం ఘటన జరిగిన రెండురోజులకే అమెరికా మరో దేశంపై ఆక్రమణకు సిద్ధమైంది. డెన్మార్క్‌లో అంతర్భాగంగా స్వయంప్రతిపత్తితో కొనసాగుతున్న గ్రీన్‌ల్యాండ్‌ని దక్కించుకోవాలని అమెరికా ఆశ పడుతున్నది. సహజవనరుల కోసమే కాకుండా ఉత్తర అర్కిటిక్ గ్రీన్ ల్యాండ్‌కు కనెక్టివిటీ ఇక్కడ అమెరికాను ఆకర్షిస్తున్నది. మరోవైపు ఉత్తర అర్కిటిక్‌పై రష్యా, చైనాలు దృష్టి పెట్టడం కూడా అమెరికా కంటిమీద నిద్రలేకుండా చేస్తున్నది. అందుకే వెనిజులాపై విజయంగా భావిస్తు?న్న ట్రంప్ వెంటనే గ్రీన్ ల్యాండ్‌పై కన్నేశారు. ఎన్నికల్లో గెలిచిన ఏడాదిలోపే గత అధ్యక్షుల కంటే ఎక్కువ జోక్యం చేసుకోవడం మొదలుపెట్టారు. మరోవైపు సీఐఏ అధికారులే వెనిజులాపై దాడికి వ్యూహం రచించారు అన్న వాదనను ఆ సంస్థకు చెందిన మాజీ అధికారులు కొట్టిపారేస్తున్నారు. ప్రస్తుతం సీఐఏకి ట్రంప్ చాలా దూరం పాటిస్తున్నారని.. ఆ సంస్థ ఇచ్చే ఇన్‌పుట్స్‌ని నమ్మడం లేదని అంటున్నారు. ఆ సంస్థకు చెందిన ముఖ్యమైన అధికారులు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడాన్ని ఈ సందర్భంగా ఉదహరిస్తున్నారు. పైగా ట్రంప్ డీప్ స్టేట్ అనే పదం ఎక్కువగా వాడటం.. అమెరికాలో ప్రభుత్వాలను సైతం శాసించే శాశ్వత వ్యవస్థలు ఉన్నాయని ఆయన చేస్తున్న ఆరోపణలు సీఐఏను ఉద్దేశించేనని పేర్కొంటున్నారు. మొత్తంగా ట్రంప్ తీసుకుంటున్న ప్రమాదకరమైన నిర్ణయాలు భవిష్యత్తులో అమెరికాకు తీవ్ర నష్టం చేకూర్చబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

భారత్ మౌనం ఎందుకు?

వెనిజులాపై దాడిని భారత్ ఎందుకు గట్టిగా ఖండించలేకపోతున్నది? అన్న సందేహం చాలామందిలో వ్యక్తమవుతున్నది. విదేశీవ్యవహారాల మంత్రి జైశంకర్ చేసిన వ్యాఖ్యలు కూడా కఠినంగా లేకపోవడం ఇందుకు బలాన్ని చేకూర్చింది. కానీ, వెనిజులాపై దాడిని ఎక్కడ భారత్ లాంటి దేశం ఖండిస్తుందేమోనన్న భయంతోనే రష్యా చమురు కొనుగోలు వంటి పాత విషయాల్ని బూచిగా చూపి టారిఫ్ 50 శాతం కాదు 500 శాతం వేసినా తక్కువేనంటూ ప్రకటనలు చేస్తున్నది. పైగా బంగ్లాదేశ్ సంక్షభాన్ని భారత్ మెడకు అంటగట్టి ఉక్కిరిబిక్కిరి అయ్యేలా చేస్తున్నది. ఇండియా ఎక్కడా అమెరికాకు వ్యతిరేకంగా కామెంట్లు చేయకుండా స్ట్రాటజిక్ గేమ్ ప్లే చేస్తున్నది. ట్రంప్ వ్యాఖ్యలతో భారత్ నుంచి విదేశీ పెట్టుబడులు పెద్దఎత్తున ఉపసంహరణ మొదలుకావడం, స్టాక్ మార్కెట్ పడిపోయే పరిస్థితులు రావడంతో ప్రభుత్వం కూడా వెనిజులా విషయంలో గట్టి విమర్శలు చేయకుండా మౌనం పాటించాల్సి వస్తున్నది. ఏ దేశమైనా తన సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడకుండా పోరాడితే ఎంతటి అగ్రరాజ్యమైనా తోకముడవక మానదు.. ఇందుకు వియత్నాం నుంచి క్యూబా, అఫ్ఘానిస్తాన్ వరకు ఎన్నో చారిత్రక వాస్తవాలు ఉన్నాయి. భవిష్యత్తులో మరో దుస్సాహసానికి దిగితే అగ్రరాజ్యానికి భంగపాటు తప్పదు.

## పాలమూరుకు నీళ్లిచ్చిన కేసీఆరే గుర్తుంటరు!



కృష్ణా నదిపై ప్రాజెక్టుల నిర్మాణానికి నిజాం కాలంలోనే ప్రతిపాదనలు చేశారు. అప్పటి హైదరాబాద్ రాజ్యంలో భాగమైన ప్రస్తుత కర్ణాటకలో ఉన్న యాద్గిర్ జిల్లాలోని తంగిడి వద్ద భీమా ప్రాజెక్టు, ఆలమట్టి వద్ద అప్పర్ కృష్ణా ప్రాజెక్టు, తుంగభద్ర ఎడమకాలువ ద్వారా 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం రాజు రూపకల్పన చేశారు. తుంగభద్ర నది నుంచి తెలంగాణకు 65, మద్రాసుకు 65 టీఎంసీలకు సాగునీళ్లు తీసుకునేందుకు హైదరాబాద్ సంస్థానం, మద్రాసు ప్రభుత్వం మధ్య 1944లో ఒప్పందం జరిగింది. ఈ తరుణంలో నిజాం చేతిలో ఉన్న హైదరాబాద్ స్టేట్ భారతదేశంలో విలీనం కావడంతో నిజాం హయాంలో చేసుకున్న ఒప్పందాలు రద్దయ్యాయి. కేంద్రంలోని అప్పటి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వమే దీనికి ప్రధాన కారణం. నిందలతో ఏం కోల్పోయినమో ప్రజలకు తెలిసిన రోజు, మీ ద్రోహం తెలిసిన రోజు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, నేతలకు రాజకీయ ఉరి వేస్తారు. ఏదేమైనా దక్షణ తెలంగాణకు వరప్రదాయిని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ మాత్రమే. ఎందుకంటే ఉమ్మడి జిల్లాలో 50 టీఎంసీల నీటినిల్వ సామర్థ్యమున్న రిజర్వాయర్లు, 12.30 లక్షల ఎకరాలకు సాగు నీటితో పాటు కల్వకుర్తి ప్రాజెక్ట్ కింద 2 లక్షల ఎకరాలు, భీమా, జూరాల, కోయిల్‌సాగర్ కింద మరో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఇది కాంగ్రెస్ నాయకులకు కనపడకపోవచ్చు. కానీ, గత పదేండ్లలో పాలమూరు ప్రాజెక్టుల కింద పండిన పంటలే దీనికి సాక్ష్యం. అప్పర్ కృష్ణా, భీమా ప్రాజెక్టులు పూర్తయి ఉంటే నేడు ఈ దుస్థితి ఉండేది కాదు. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కృష్ణా నదిపై తెలంగాణ కోసం ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. ప్రస్తుత శ్రీశైలం ప్రాజెక్టు 86 కిలోమీటర్ల ఎగువన సిద్దేశ్వరం వద్ద నిర్మించాల్సి ఉంది. కొల్లాపూర్ దగ్గర్లోని మంచాలకట్ట సమీపంలో ఉన్న సిద్దేశ్వరం వద్ద ఆ ప్రాజెక్టు నిర్మించి ఉంటే తెలంగాణకు గ్రావిటీ ద్వారా నీళ్లు అందేవి. నందికొండ వద్ద నిర్మించాల్సిన నాగార్జున సాగర్‌ను 24 కిలోమీటర్ల దిగువన నిర్మించారు. తద్వారా ప్రాజెక్టుల ముంపును తెలంగాణకు మిగిల్చి, సాగు నీళ్లను ఆంధ్రాకు తరలించారు అప్పటి వలస పాలకులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రాంతానికి దక్కాల్సిన సాగునీటి హక్కుల కోసం ఆనాటి నాయకులు ట్రిబ్యునల్ ముందర సరిగ్గా వాదించలేకపోయారనేది ముమ్మాటికీ వాస్తవం. అప్పటికే సర్వే పూర్తి చేసుకున్న ప్రాజెక్టులను ట్రిబ్యునల్ ముందు ఉంచకపోగా, వాటి రద్దు కోసం అప్పటికే చేసుకున్న ఒప్పందాలను సైతం విలువలేని వాటిగా పరిగణించేటట్టు వ్యవహరించారు. తుంగభద్ర నది మీద కుడి, ఎడమ వైపులా గల కాలువల కోసం చెరో 65 టీఎంసీలు వాడుకోవాలని నిజాం హయాంలో ఒప్పందం జరిగింది. కానీ, ఆశ్చర్యకరంగా తుంగభద్ర కుడివైపు నీళ్లు కేటాయించుకొని 60 టీఎంసీలు వాడుకుంటూ, తుంగభద్రకు ఎడమ వైపున ఉన్న తెలంగాణకు కనీసం 6 టీఎంసీలు కూడా వాడుకోలేని పరిస్థితిని కల్పించారు. 1969లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పడింది. అయితే, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు మూలంగా తెలంగాణ నష్టపోయిన సాగునీటి వివరాలను అప్పటి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ట్రిబ్యునల్‌కు వెల్లడించలేదు. నాటి వలస ప్రభుత్వం వివరాలు వెల్లడించకపోయినా, సాగునీళ్లు అడగకపోయినా తీవ్రంగా నష్టపోయిన పాలమూరును చూసి 17.80 టీఎంసీలు కేటాయిస్తున్నట్టు బచావత్ ప్రకటించారు. సాగర్ ప్రాజెక్టును కిందికి తీసుకుపోయింది చాలదన్నట్టు, ఆ తర్వాత శ్రీశైలం ప్రాజెక్టును నిర్మించినప్పుడు జల విద్యుత్తు ప్రాజెక్టు పేరిట తెలంగాణ ప్రజలను నమ్మించారు. తర్వాతి కాలంలో మద్రాసు నగరం దాహార్తి తీర్చే సాకుతో ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక వాటాల నుంచి ఐదు టీఎంసీల చొప్పున 15 టీఎంసీలను పోతిరెడ్డిపాడు వద్ద పొక్క పెట్టి మద్రాసుకు తరలించారు. మంచినీటి తరలింపు పేరుతో కాలువలు తవ్వుతున్న క్రమంలో 'కడప, నెల్లూరు జిల్లాల ప్రజల కండ్లముందు నుంచి, ఇండ్ల ముందు నుంచి నీళ్లు వెళ్తున్నాయి. కరువుతో ఉన్నాం కాబట్టి, మా పంటల సాగుకు నీళ్లు ఇవ్వండని ప్రజలు అడుగుతున్నారు. కాబట్టి రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తాం' అని ప్రకటించారు. శ్రీశైలం ప్రాజెక్టు సాగునీళ్ల కోసం కాదని, విద్యుత్ అవసరాల కోసమేనని చెప్పి తెలంగాణ ప్రజలను ఏమార్చి మంచినీటి పేరుతో పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి, తర్వాతి కాలంలో 11 వేల క్యూసెక్కులను 44 వేల క్యూసెక్కులకు పెంచి, అనంతరం దాన్ని మూడు పాయలు చేసి, కాలువ వెడల్పును 72 మీటర్లకు పెంచి ఏకంగా నదినే మలుపుకొనే విధంగా పోతిరెడ్డిపాడును తయారు చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదే. ఆది నుంచి శ్రీశైలం నీళ్లను తెలంగాణకు దూరం చేసే కుట్రలు కొనసాగుతున్నాయి. దానిలో అంతర్భాగమే నీళు లేని జూరాల నుంచి 'నీళ్లు తీసుకొని వెళ్లండి' అని చెప్పడం. 'మొదట అక్కడే నది పారుతుంది. అక్కడే ఎక్కువ మోటర్లు పెట్టండి' అన్న వాదనను ప్రచారం చేశారు.

# సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర....

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్...



హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష)** : సికింద్రాబాద్‌కు ఓ చరిత్ర ఉంది. సుదీర్ఘ చరిత్ర కలిగిన సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బ తీసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ విషయమై తలసాని మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన లీ ప్యాలెస్‌లో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీరోడ్ లోని గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సికింద్రాబాద్ అంటే లష్కర్ బోనాలు, రాష్ట్రపతి విడిది, డిఫెన్స్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆర్ట్స్ కాలేజీ, మహబూబ్ కాలేజ్. చరిత్ర ఉన్నప్పటి నుంచి జంట నగరాలు.. అంటే ట్యాంక్ బండ్ అటువైపు హైదరాబాద్- ఇటువైపు సికింద్రాబాద్. కొత్తగా ఏర్పడిన మల్కాజిగిరి గ్రామం, సైబరాబాద్ గ్రామం, శంషాబాద్ గ్రామం.. అవి గ్రామాలు కాలక్రమేణా విస్తరించబడ్డాయి. కానీ చరిత్ర ఉన్నట్వంటి సికింద్రాబాద్ పేరు మార్చి మూడు కార్పోరేషన్లుగా.. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి చేయడమంటే సికింద్రాబాద్ చరిత్ర మార్చేసే ప్రయత్నం. ఆ రోజుల్లో డిఫెన్స్ ఇక్కడికొచ్చినప్పుడు వాళ్ల ఒప్పందం ప్రకారం 1809లో సికింద్రాబాద్ ఏర్పడింది.ఎప్పుడు చూసినా నార్త్ జోన్ ఏరియా సికింద్రాబాద్ ప్రాంతమంతా ప్రశాంతమైన వాతావరణం కనిపిస్తుంది. అన్ని మతాలు కలిసి సమానంగా చూడబడే సికింద్రాబాద్ ప్రాంతాన్ని రాచరిక పాలన కొనసాగిస్తా.. ఏదో నా రాజ్యం ఉన్నది నా ఇష్టం ఉన్నట్టు చేసుకుంటా అనుకోవడం సాగవని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అనే విషయాన్ని మరిచి రాచరిక పాలన సాగిస్తామంటే ఊరుకునేది లేదని తలసాని హెచ్చరించారు. గ్రామం నుండి క్రమక్రమంగా విస్తరించిన ప్రాంతం మల్కాజిగిరి.సికింద్రాబాద్‌కు ఎంతో గణ చరిత్ర ఉంది. డివిజన్ల విభజన కూడా అంతా గందరగోళంగా చేశారు. ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోకుండా కార్యాలయాలలో కూర్చొని మ్యాప్‌ల ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేశారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదు. ఈ ప్రాంత ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు.

# 108 అంబులెన్స్‌లకు ఆకస్మిక తనిఖీ...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష)** : పెద్దపల్లి పట్టణంలోని 108 అంబులెన్స్‌ను జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాల పనితీరు, నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. పరికరాల సక్రమ వినియోగం, నిర్వహణపై సిబ్బందికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాల్‌కు వేగవంతమైన స్పందన ఇవ్వాలని కుమారస్వామి ఆదేశించారు. 108 అంబులెన్స్ సేవలు సమర్థంగా కొనసాగితే ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. గర్భిణీలు, రోడ్డు ప్రమాదాలు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడటంలో 108 సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అభినందనీయమని కుమారస్వామి కొనియాడారు. అత్యవసర సమయాల్లో ప్రతి నిమిషం ఎంతో విలువైనదని, వేగవంతమైన స్పందనే ప్రాణరక్షణకు మార్గమని ఆయన ఉద్ఘాటించారు. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది నూనె దేవేందర్, రామినేని రవి, పూరెల్ల అఖిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల బాలికల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం....




నాగర్‌కర్నూల్**ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష)** : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు సురక్ష అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ శ్రీమతి ఏ. శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన కనీస అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలి, జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలి, నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయని విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే సమాజమంతా సురక్షితంగా మారుతుందని ఆమె తెలిపారు. తాము నేర్చుకున్న రోడ్డు భద్రతా నియమాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రోడ్డు సేఫ్టీ ర్యాలీ నిర్వహించి, రోడ్డు భద్రతకు సంబంధించిన నినాదాలు చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను మరింత బలపరిచారు. అనంతరం శ్రీమతి ఏ. శ్రీదేవి జిల్లా రవాణా అధికారులు, పోలీస్, ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీసీ అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వకుండా చర్యలు తీసుకునేలా పెట్రోల్ బంకుల యాజమాన్యాలకు సూచించాలని తెలిపారు.అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించి, వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా సురక్షిత ప్రయాణానికి అవసరమైన సూచనలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీటీఓ చిన్న బాలు, రాజశేఖర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, మనోజ్ కుమార్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ....



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష)** : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో రూపొందించిన భవన నిర్మాణ కార్మికుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా లేబర్ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్మికుల సంక్షేమ బోర్డును తప్పకుండా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంతో దూరదృష్టితో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసిందని, దీని ద్వారా వేలాది మంది కార్మికులకు వివిధ సంక్షేమ పథకాల లబ్ధి అందుతోందని జిల్లా లేబర్ అధికారి తెలిపారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న పెద్ద మేస్త్రీలు తమ కింద పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డు ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని, అర్హులైన కార్మికులందరినీ జిల్లా లేబర్ కార్యాలయంలో నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకొని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కార్డు రిన్యువల్ చేసుకుంటే ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక, సామాజిక భద్రతా పథకాల ఫలాలు పొందవచ్చని ఆయన వివరించారు. కార్మికుల భవిష్యత్ భద్రతకు ఈ సంక్షేమ బోర్డు ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మనారాయణ, దర్శన్ మేస్త్రీ, టౌన్ అధ్యక్షులు సత్యం మేస్త్రీ, జేపీ చారి, పాండు మేస్త్రీ, పెయింటర్స్ యూనియన్ నాయకులు వెంకటేశు తదితరులు పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమంపై ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

# చెవిలో అదే పనిగా 'మోత' మోగుతోందా? ఇలా చేస్తే మంచిదంటున్న నిపుణులు!

## టినిటస్? అంటే ఏంటి?

## ఈ సమస్య ఎందుకు వస్తుంది?



బయట ఎలాంటి చప్పుడూ ఉండదు. కానీ, ఏదో మోగుతున్నట్టు నిరంతరం వినిపిస్తూనే ఉంటుంది. దాని మీదికి దృష్టి మళ్లితే చాలు, ఇంకాస్త ఎక్కువగానూ వినిపిస్తుంటుంది. చెవిలో మోత ఇలాగే వేధిస్తుంది. ఈ పరిస్థితిని టినిటస్ అని అంటారు. దీనివల్ల నిద్ర సరిగా పట్టకపోవటం, ఏకాగ్రత కొరవడటం, కుంగుబాటు, నిరాశ, చిరాకు, ఆందోళన వంటి వాటికి దారితీస్తుంది. అంతేకాదు, శారీరకంగా, మానసికంగా తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది. దీంతో కొంతమంది నలుగురిలో కలవలేక ఒంటరిగానూ ఉండిపోతుంటారు. టినిటస్ నయం చేయటం అన్నిసార్లూ సాధ్యం కాకపోయినా కొన్ని జాగ్రత్తలతో లక్షణాలను తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

### కారణాలను తెలుసుకోవటం :

టినిటస్‌ను సాధారణంగా రింగింగ్ శబ్దంగా వర్ణిస్తారు, కానీ కొంతమంది గర్జించడం లేదా బజ్ చేయడం వంటి ఇతర రకాల శబ్దాలను వింటారని అధ్యయనం పేర్కొంది. ముఖ్యంగా, వినికిడి లోపం గలవారిలో టినిటస్ తరచూ కనిపిస్తుంటుంది. దీనికి కొన్నిరకాల మందుల ప్రభావం కారణం కావొచ్చంటున్నారు నిపుణులు. అలాగే, అరుదుగా శ్రవణ నాడిని నొక్కే కణితులతోనూ రావొచ్చని చెబుతున్నారు. కాబట్టి, చెవి, గొంతు, ముక్కు డాక్టర్లను సంప్రదించి కారణాలను గుర్తించటం మంచిదని సూచిస్తున్నారు. ఈ క్రమంలో టినిటస్ చికిత్స తీసుకుంటే మోత నయం కావొచ్చు లేదా తీవ్రతైనా తగ్గించుకోవచ్చు.

### వినికిడి సాధనాలు :

వినికిడి లోపం గలవారు వినికిడి పరికరాలను వాడుకుంటే మేలు. ఇవి బాగా వినిపించేలా చేయటమే కాకుండా మోత తగ్గటానికీ తోడ్పడతాయంటున్నారు.

### మాస్కింగ్ పరికరం :

వినికిడి సాధనంగా కనిపించే మాస్కింగ్ పరికరాలు సహజ శబ్దాలను పుట్టించటం ద్వారా మోత మరుగున పడేలా చేస్తాయంటున్నారు నిపుణులు. ఈ శబ్దాలు మెదడు ధ్యాసను మళ్లించి, మోత తగ్గిన భావన కలిగిస్తాయి. వినికిడి సాధనంతో కూడిన మాస్కింగ్ పరికరాలు మార్కెట్లలో అందుబాటులో ఉన్నాయి. ఒకవేళ పరికరం వద్దనుకుంటే ఈజీ టిప్స్ పాటించొచ్చని చెబుతున్నారు. రాత్రివేళ మంచం పక్కన స్మార్ట్?ఫోన్, రేడియో వంటి వాటితో ఇష్టమైన సంగీతాన్ని వినొచ్చు. ఈ క్రమంలో మెదడును దారి మళ్లించే శబ్దాలు ఏవైనా ఉపయోగపడతాయని గుర్తించాలి. వైట్ నాయిస్, ప్రకృతి శబ్దాలు లేదా పరిసర సౌండ్‌స్కేప్‌లు వంటివి మెదడును దృష్టి మరల్చడంలో, టినిటస్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయని ఎశ్రీవజవశ్రీఖఅఎఎశ్రీఅఅఇఎ అధ్యయనం పేర్కొంది.

### ప్రేరకాల గుర్తింపు :

ఎలాంటి పరిస్థితుల్లో చెవిలో మోత ఎక్కువగా బాధిస్తోందో గుర్తించి, వాటి జాబితా రాసుకోవాలి. దీంతో మోత ఎప్పుడు వేధిస్తుందో అంచనా వేసి, దాన్ని నివారించుకోవచ్చంటున్నారు నిపుణులు. కెఫిన్, ఆల్కహాల్, ధూమపానం అలాంటి వాటికి దూరంగా ఉంటే మోతను తగ్గించుకునే అవకాశముందని ఎవఎ అధ్యయనం పేర్కొంది.

### వ్యాయామం :

క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మోత తీవ్రత, దీంతో కలిగే అసౌకర్యం తగ్గుతాయి. వ్యాయామంతో మొత్తంగా ఆరోగ్యం మెరుగవుతుందని, కంటి నిండా నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. ఇవి రెండూ చెవి మోత తగ్గటానికి తోడ్పడతాయని చెబుతున్నారు.

### ధ్యానం, ప్రాణాయామం :

మనసును కుదురుగా నిలిపే ప్రాణాయామం, ధ్యానం కూడా మేలు చేస్తాయి. ఇవి నిరాశ, ఆందోళన, కుంగుబాటు తగ్గిస్తాయి. అందరితో కలివిడితనం పెరుగుతుంది. చెవిలో మోత గల వారిలో మానసిక ఆరోగ్యం మెరుగవటానికివి సహాయపడతాయి.

### ఒత్తిడి తగ్గించుకోవాలి :

మానసిక ఒత్తిడి చెవిలో మోత భావన పెరిగేలా, దానికి అతిగా స్పందించేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలని అష్టం.బఎ అధ్యయనం పేర్కొంది.

### నలుగురితో కలివిడిగా :

కొన్ని సందర్భాల్లో చెవి మోత భరించలేని స్థితికి చేరుకోవచ్చు. ఇది ఒంటరితనానికి, మోత మీద ధ్యాస మరింత ఎక్కువగా పెట్టటానికి దారి తీస్తుంది. కాబట్టి, మనసుకు ఆనందం కలిగించే వారితో సమయం గడిపేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. కనీసం ఫోన్‌లో మాట్లాడినా, మెసేజ్‌లతో చర్చించినా చాలని చెబుతున్నారు. దీంతో మోత మీది నుంచి ధ్యాస మళ్లుతుంది. తద్వారా ప్రశాంతత, ఆనందం, ఆశావహ దృక్పథం పెరుగుతాయి.

### కౌన్సెలింగ్ :

టినిటస్ మరీ ఇబ్బంది పెడుతుంటే మానసిక నిపుణులను సంప్రదించి, కౌన్సెలింగ్ తీసుకోవటం మంచిదట. ఇందులో మోతకు సంబంధించిన ప్రతికూల ఆలోచలను విధానాన్ని, మోతకు స్పందించే తీరును మార్చుకునేలా శిక్షణ ఇస్తారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# 10 వేల అడుగులు 45 నిమిషాల వర్కౌట్స్? ఆరోగ్యానికి ఏది బెస్ట్?

## వాకింగ్ జం వర్క్?అవుట్స్ - ఈ రెండింటిలో ఆరోగ్యానికి మేలు చేసేది ఏది? నిపుణులు సమాధానమేంటి!





శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం చాలా అవసరం. ప్రతి రోజు 10 వేల అడుగులు నడవడం లేదా 45 నిమిషాలు వర్కౌట్స్? చేయడం మంచిదని చెబుతుంటారు నిపుణులు. అయితే, చాలా మందికి ఈ రెండింట్లో ఏది చేస్తే మేలు? అనే అనుమానం వస్తుంటుంది. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటి? ఏది చేస్తే మంచిదో ఈ స్టోరీలో చూద్దాం.

### 10 వేల అడుగులు :

ఇదొక చాలా తేలిక, చవకైన, అందరికి అందుబాటులో ఉండే వ్యాయామం. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఎవరైనా చేయొచ్చు. రోజుకు 10 వేల అడుగులు నడవడం ద్వారా శరీరంలో రక్తప్రసరణ, జీర్ణ వ్యవస్థ మెరుగవుతాయంటున్నారు నిపుణులు. ఇది హృదయ స్పందన రేటును పెంచుతుందని, రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, రక్తపోటును తగ్గిస్తుందని ఎష్ట్రవ చీబ్‌తీఈఅశీఅ నాశీబతీఎవ అధ్యయనం పేర్కొంది. అంతేకాదు, ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభించడంతో పాటు బరువు నియంత్రణలో ఉంటుందట. దీనికి ఖరీదైన పరికరాలు లేదా ప్రత్యేక నైపుణ్యాలు అవసరం లేదు. అయితే ఒకేసారి 10వేల అడుగులు నడవాల్సిన అసవరం లేదట. మన సమయాన్ని కొన్ని భాగాలుగా విడగొట్టి రోజులో వీలు కుదిరినప్పుడల్లా చేయొచ్చని చెబుతున్నారు. ఉదయం ఒక అరగంట లేదా గంట నడవడంతోనే సగానికిపైగా టార్గెట్ పూర్తి చేసుకోవచ్చట. ఆఫీసులో గంటకోసారి కుర్చీలో నుంచి లేచి 10 నిమిషాలు నడవడం, లిఫ్ట్ ఎక్కే బదులు మెట్లమార్గం ఎంచుకోవడం, రాత్రిపూట భోజనం చేసిన తర్వాత మరో 15 నిమిషాలు నడిచి లక్ష్యాన్ని పూర్తి చేయొచ్చని అంటున్నారు. ఇప్పుడు అడుగులు లెక్కించడానికి స్మార్ట్‌వాచ్‌లు ఎలాగో ఉన్నాయి. సెల్?ఫోన్‌లోనూ ఈ అప్లికేషన్స్ అందుబాటులో ఉన్నాయి. నడక వ్యాయామాన్ని మాత్రమే ఎంపిక చేసుకోవడం వల్ల కొన్ని నష్టాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. నడకతోనే కండరాలు బలంగా మారవని, ఫిట్‌గా అవడానికి ఎక్కువ సమయం పడుతుందని చెబుతున్నారు. అయితే, క్రమం తప్పకుండా నడక సాగించాలి. మధ్యలో ఆపేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదంటున్నారు.

### 45 నిమిషాల వ్యాయామం :

జిమ్‌లో సైక్లింగ్, కార్డియో, వర్కౌట్స్ వంటివి ఏవైనా చేయొచ్చు. ఈ 45 నిమిషాల ఎక్సర్?సైజ్?తో తక్కువ సమయంలో ఎక్కువ క్యాలరీలు కరుగుతాయంటున్నారు నిపుణులు. తద్వారా తొందరగా బరువు తగ్గే అవకాశముందట. శరీరంలోని కండరాలు దృఢంగా మారడంతో పాటు శక్తి లభిస్తుందని, శరీరం ఫిట్‌గా ఉండటంతో మానసిక ప్రశాంతత పొందుతారని.. తద్వారా చక్కటి నిద్ర పడుతుందని అంటున్నారు. ఈ క్రమంలో ఉదయం లేదా సాయంత్రం జిమ్‌కెళ్లి వ్యాయామాలు చేయడం, ఇంట్లోనే కార్డియో, యోగాసనాలు వంటివి చేయొచ్చని అంటున్నారు. సైక్లింగ్ చేస్తూ శరీరానికి శ్రమ కలిగించవచ్చని చెబుతున్నారు. శారీరక శ్రమ ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుందని, ఆరోగ్యకరమైన కండరాల పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అధ్యయనం పేర్కొంది. ఈ ఎక్సర్?సైజ్?లు ఎలా పడితే అలా చేసే వీలు లేదు. తేలిక పాటి వ్యాయామాల నుంచి క్రమంగా కఠిన వ్యాయామాలకు నిదానంగా వెళ్లాలి. ఒకేసారి కఠినమైనవి చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు నిపుణులు. జిమ్‌లో ట్రైనర్ శిక్షణ ఇస్తారు. ఇంటి దగ్గరే చేయాలనుకుంటే ఆన్‌లైన్‌లో వ్యాయామాలకు సంబంధించి అనేక మొబైల్ అప్లికేషన్స్, వీడియోలు అందుబాటులో ఉన్నాయని సూచిస్తున్నారు.

### ఈ రెండింట్లో ఏదీ బెస్ట్ :

సాధారణ, నిలకడైన ఆరోగ్యం కోసం రోజూ 10 వేల అడుగులు నడిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. అదే, కాస్త తొందరగా బరువు తగ్గాలి, కండరాలు దృఢంగా మారాలంటే 45 నిమిషాల వ్యాయామం మేలని చెబుతున్నారు. సంపూర్ణ ఆరోగ్యం, ఫిట్‌నెస్ కావాలంటే రెండూ చేయొచ్చని సూచిస్తున్నారు. ఏం చేసినా, క్రమం తప్పకుండా చేస్తేనే ఫలితముంటుందని చెబుతున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రూ.15 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రైవేట్ డ్రైవర్....




వరంగల్/ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష) : ఫిర్యాదుదారుని పనులు త్వరగా పూర్తి చేస్తామని నమ్మబలికి లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ వరంగల్ కమిషనరేట్‌కు చెందిన పోలీసు అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కేయూసీ (కాకతీయ యూనివర్సిటీ) రక్షక భట నిలయంలో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.శ్రీకాంత్ తన ప్రైవేట్ డ్రైవర్ ఎం.డి. నజీర్‌తో కలిసి రూ.15,000 లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఫిర్యాదు దారునిపై గతంలో నమోదైన ఒక కేసుకు సంబంధించి నోటీసు జారీ చేయడం, ఛార్జిషీట్‌ను త్వరితగతిన దాఖలు చేయడం, అలాగే జప్తు చేసిన వాహనాలు మరియు మొబైల్ ఫోన్లను విడుదల చేయడానికి సబ్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీకాంత్ లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఫిర్యాదు దారుని నుండి రూ.15,000 వేలు తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.దింతో లంచం ఇవ్వడానికి ఇష్టపడని ఫిర్యాదుదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు ట్రాప్ ఆపరేషన్ నిర్వహించారు. ముందుగా పథకం ప్రకారం ఫిర్యాదుదారుని ద్వారా లంచం తీసుకుంటుండగా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌తో పాటు అతని ప్రైవేట్ డ్రైవర్ నజీర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లంచంగా తీసుకున్న నగదును స్వాధీనం చేసుకుని, అవసరమైన ఆధారాలు సేకరించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ అధికారులపై ప్రజలు భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ ఘటన వరంగల్ కమిషనరేట్‌లో చర్చనీయాంశంగా మారింది.

# సుద్దపల్లి సుధాకర్ కు ప్రాణహాని ఉంది వెంటనే కోర్టులో హాజరు పర్చాలీ...



హైదరాబాద్/ఆకాంక్ష జనవరి 08(ఆకాంక్ష) : సుద్దపల్లి సుధాకర్ కు ప్రాణహాని ఉంది వెంటనే కోర్టులో హాజరు పర్చాలని ప్రగతి శిలా మహిళా సంఘం జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క నేడొక ప్రకటనలో డిమాండ్ చేసారు.నాలుగు రోజుల క్రితం సిరిసిల్ల పోలీసులు ఆర్మూరు పట్టణశీ లొ సుధాకర్ ఇంట్లో రాత్రి 10 గంటలకు అదుపులోకి తీసుకున్నారు గత నాలుగు రోజులుగా సుధాకర్ ను ఎక్కడ ఉంచారో సిరిసిల్ల పోలీసులు తెలుపడం లేదు,ఆయనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయి, విచారణ పేరుతో సుధాకర్ ను మానసికంగా,శారీరకంగా వేధిస్తూ,అతని చిత్ర హింసలకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు.అతని కుటుంబ సభ్యులు మానసిక స్థితిని కోల్పోయారు ఇంటికి పెద్ద దిక్కు గత నాలుగు రోజులుగా పోలీసులు అధీనంలో ఉండడంతో వారు తీవ్రమైన మానసిక వత్తిడికి గురవుతున్నారు.తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు సుద్దపల్లి సుధాకర్ నిత్యం ప్రజల కోసం ప్రజాస్వామిక వ్యవస్థ లో పని చేస్తూ కూలి పని చేసుకుంటూ ప్రజా ఉద్యమంలో ఉంటున్న ఒక మాదిగ జాతి బిడ్డను సిరిసిల్ల పోలీసులు చర్య సుధాకర్ పట్లా చూపడం సరి కాదని ,ఏదైనా ఉంటే కోర్టులో హాజరు పర్చాలని,కుటుంబ సభ్యులకు చూపించాలని పిఓడబ్లు జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క సిరిసిల్ల పోలీసులు అధికారులను కోరారు.

## మంథని శ్రీ షిరిడి సాయిబాబా
# ఆలయంలో అన్నదాన కార్యక్రమం...



మంథని/**ఆకాంక్ష జనవరి 08:** మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పుష్య మాసం సందర్భంగా గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ అన్నదానం చేసిన వారు పనకంటి మురళీ దంపతులు ఏర్పాటు చేశారని ఇప్పటినుండి ప్రతి రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు.

## విశ్వ బ్రాహ్మణుల సంక్షమానికి
# ఎమ్మెల్యే చొరవ అభినందనీయం...
### విశ్వకర్మ ఐక్య సంఘం చేతుల మీదుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సన్మానం...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 08:** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శాసనసభ వేదికగా విశ్వ బ్రాహ్మణ సమాజానికి సంబంధించిన సమస్యలను బలంగా ప్రస్తావించి, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరిన తీరు అభినందనీయమని పెద్దపల్లి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. విశ్వ బ్రాహ్మణుల జీవనోపాధి, సంక్షమం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ వంటి కీలక అంశాలను శాసనసభ వేదికగా ప్రస్తావించడం సమాజానికి ఎంతో ధైర్యం కలిగించిందని సంఘం నాయకులు పేర్కొన్నారు. సమాజ సమస్యలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చూపిన చొరవ వల్ల ప్రభుత్వం దృష్టి ఆకర్షించబడుతుందని, భవిష్యత్తులో కూడా విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధికి ఆయన ఇదే విధంగా కృషి కొనసాగించాలని కోరారు. ఈసందర్భంగా జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేంద్ర చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నౌండ్ల సంతోష్ చారి మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, తద్వారా సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక భద్రత కలుగుతుందని తెలిపారు. విశ్వ బ్రాహ్మణుల ఆత్మగౌరవం, సామాజిక అభివృద్ధి కోసం శాసనసభలో గళం వినిపించిన ఎమ్మెల్యేకు సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మియాపురం వీరాచారి, జిల్లా నాయకులు వేదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జనప్ప జగదీశ్వర ఆచారి, నస్పూర్ మండల అధ్యక్షులు సిరికొండ సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండటంతో పాటు పచ్చదనం పెంపొందించాలనే లక్ష్యంతో ఖాళీ ప్రదేశాలలో పలు మొక్కలను వైద్యులు, సిబ్బందితో కలిసి ఆయన నాటించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వార్డుల్లో శుభ్రత పాటించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓపీ, ఐపీ విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు. పరిశుభ్రమైన వాతావరణం రోగుల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పారిశుధ్య సేవలందిస్తున్న కార్మికులు, సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఈ నెల 12న సోమవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి నగదు పారితోషికాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాణిదేవి, నర్సింగ్ అధికారి ఆనంద్, హెల్ప్‌డెస్క్ ఇన్‌చార్జ్ యాదగిరి, సానిటేషన్ సిబ్బంది నాగరాజు, మహేష్, శేఖర్, రాజు, రాజశేఖర్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి, పరిశుభ్రతే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఈ నెల 10న జిల్లా ఆత్మీయ అభినందన సన్మాన సభ...

నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు ఈ నెల 10వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా ఆత్మీయ అభినందన సన్మాన సభను నిర్వహించనున్నట్లు బీసీ సంఘం బీజీనపల్లి మండల అధ్యక్షులు వేముల సత్యశీల సాగర్ తెలిపారు. బీజీనపల్లి మండల కేంద్రంలోని ఎం.జె.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరగనుందని ఆయన వెల్లడించారు. బీజీనపల్లి మండల బీసీ సంఘం, మంగనూర్ బీసీఉఎస్సీఉఎస్టీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న బహుజన వర్గాల ప్రజాప్రతినిధులను గౌరవించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంఘం రాష్ట్ర నాయకులు, విశ్రాంత కలెక్టర్ టి. చిరంజీవులు, బీసీఉఎస్సీఎస్టీ జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారాదన్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు గౌరవాధ్యక్షులు దాసర్ల వెంకటస్వామి తెలిపారు. ప్రజాప్రతినిధులు తమ ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాసేవలో పోషించాల్సిన బాధ్యతలపై విస్తృత అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సన్మాన సభకు జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ నూతన ప్రజాప్రతినిధులు, బహుజన ఉద్యమ నాయకులు, కళాకారులు, కవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి సంబంధించిన మరిన్ని వివరాలకు 9133990933, 9440856075 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన గాయత్రి విద్యార్థులు...




పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 08:** పెద్దపల్లి జిల్లాకు చెందిన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతూ ఘన విజయాలు సాధించారు. బెంగళూరుకు చెందిన ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ సంస్థ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ర్యాంకులు సాధించి జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ వేదికపై నిలబెట్టారు. అకడమిక్ టాలెంట్‌ను గుర్తించేందుకు నిర్వహించిన ఈ పరీక్షలో 9వ తరగతి విద్యార్థి జంగంపల్లి సాత్విక అంతర్జాతీయ స్థాయిలో 43వ ర్యాంకు సాధించగా, 8వ తరగతి విద్యార్థి చాట్ల శ్రీమాన్ 48వ ర్యాంకు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులకు నిర్వాహకులు పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల విజయాలపై గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల నిరంతర కృషికి తోడుగా తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అంకితభావమే ఈ విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యారంగంలో గాయత్రి విద్యానికేతన్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 08:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్‌ఉఅలైవ్ కార్యక్రమంలో భాగంగా భవిష్యత్తులో రోడ్డు ప్రమాద రహిత సమాజం నిర్మాణం, ప్రమాదాల్లో మరణాల నియంత్రణ లక్ష్యంగా న్యాయసేవాధికార సంస్థ, గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ శాఖ సంయుక్తంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత, న్యాయపరమైన అంశాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు.




హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాధాన్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్లు వాహనాలు నడిపినప్పుడు ఎదురయ్యే న్యాయ పరమైన సమస్యలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితుల హక్కులు, పౌరుల బాధ్యతలు, చట్టపరమైన చర్యలపై న్యాయ సేవాధికారులు విద్యార్థులకు వివరించారు. అనంతరం జడ్జి, పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ నుండి గాంధీ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ యుద్ధాల సమయంలో కంటే నిత్య జీవితంలో రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్లు వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులకు కూడా అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతకు రాయబారులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు, సెషన్స్ న్యాయమూర్తి ఐ. సురత్ రాజ్ సింగ్, ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జడ్జి) ఎన్. వెంకట సచిన్ రెడ్డి, ద్వితీయ అదనపు న్యాయమూర్తి ధ్రువ వెంకటేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్, రామరాజు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ప్రభుత్వ, శ్రీ చైతన్య మహర్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ పేరు వాడుకుంటూ అసలు వారసులను అణగదొక్కారు...
### కాంగ్రెస్ తీరుపై గుజ్జుల రామకృష్ణారెడ్డి ఫైర్..



పెద్దపల్లి టౌన్/ **ఆకాంక్ష జనవరి 08:** ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలకు దిగుతోందని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. గురువారం పెద్దపల్లి టౌన్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పనలో భాగంగా పనిదినాలను 125కి పెంచుతూ జీరాంజీ పథకాన్ని మోదీ ప్రభుత్వం అమలు చేస్తుంటే, నకిలీ గాంధీలుగా మారిన కాంగ్రెస్ నేతలు దాన్ని వ్యతిరేకించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. అసలు గాంధీ వారసులను అణగదొక్కిన వారికే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని గుజ్జుల చమత్కరించారు. దేశ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చే పథకాలను కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తుంటే, రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాటినుంచి దేశంలోని అన్ని రాష్ట్రాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి బీజేపీ ప్రభుత్వం నిస్పక్షపాతంగా నిధుల కేటాయింపులు చేస్తోందని గుజ్జుల స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపల్ కేంద్రాలకు అందుతున్న నిధుల వల్లే అభివృద్ధి సాధ్యమవుతోందని తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల సుమారు రూ.1,600 కోట్ల కేంద్ర నిధులు నిలిచిపోయాయని, దీనికి పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఇప్పటికే నిలిచి పోయిన సుమారు రూ.3,000 కోట్లను కేంద్ర ప్రభుత్వం పంచాయతీ ఖాతాల్లో జమచేసిందని గుర్తుచేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీలో నిలిచే కార్యకర్తలను గెలిపించుకునేందుకు సమిష్టిగా కృషి చేస్తామని గుజ్జుల ధీమా వ్యక్తం చేశారు. గతంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తల రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పేర్కొన్నారు. అన్ని భేషజాలను పక్కనపెట్టి ఐక్యంగా పోరాడి పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ బీజేపీ నాయకులు ఠాకూర్ రాంసింగ్, శిలారపు పర్వతాలు, కడారి అశోక్ రావు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, శిలివేరు ఓదెలు, ఎండి ఫహీం, ఉప్పు కిరణ్, పెంజర్ల రాకేష్, సోడాబాబు, పిట్ట వినయ్, బండ కరుణాకర్, మోర మనోహర్, ప్రమోద్, రేవెళ్లి సందీప్, జెట్టి రాజు, కాసనగొట్టు విజయ్, భూతగడ్డ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు సముదాయం పట్టణ పరిధిలోనే నిర్మించాలి...
### న్యాయవాదుల ఆందోళన...




పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 08:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పట్టణ పరిధిలోనే నూతన జిల్లా కోర్టు భవన సముదాయాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కోర్టు భవనాలను పట్టణానికి దూరంగా నిర్మించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, ప్రజలకు మరియు న్యాయవాదులకు సౌకర్యవంతంగా ఉండేలా పట్టణ పరిధిలోనే అనువైన స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, కోర్టులు పట్టణానికి దూరంగా ఉంటే కక్షదారులు, సాక్షులు, న్యాయవాదులు రోజూ రవాణా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామాల నుంచి వచ్చే సామాన్య ప్రజలకు ప్రయాణ ఖర్చులు, సమయ వ్యయం పెరిగి న్యాయసేవలు పొందడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. కోర్టులు పట్టణ కేంద్రంలో ఉంటే ప్రజలకు చేరువగా న్యాయం అందే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంగా పెద్దపల్లి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కోర్టు భవన సముదాయాన్ని కూడా పట్టణ పరిధిలోనే నిర్మించడం వల్ల న్యాయ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. వెంటనే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పట్టణ పరిధిలో సరైన స్థలాన్ని గుర్తించి కోర్టు భవనాల నిర్మాణాన్ని ఇక్కడే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్‌ను తెలియజేస్తూ బ్యానర్లు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు టి. అగయ్ క్రాంతి సింగ్ (వైస్ ప్రెసిడెంట్), కె. శ్రీనివాస్ (జనరల్ సెక్రటరీ)తో పాటు సి. సత్యనారాయణ రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, డి.వి. రమణారెడ్డి, తిరుపతి రావు, ఎస్.వి. రమాదేవి, ద్రౌపతి, సత్తయ్య, టి. హనుమాన్ సింగ్, నవీన్ వృద్ధండ, రెడ్డి శంకర్, కొండబత్తుల ఆంజనేయులు, ఇమ్మాన్, వి. రమేష్, ఎస్. వెంకటేష్, బాబ్బీ, మౌటం శ్రీనివాస్, అసరి రమేష్, కావేటి సాయి, పి. శివకుమార్, కె. శ్రవణ్ కుమార్, ఎస్. అశోక్, బి. గణేష్, నవీన్ సింగ్, టి. హరీష్, లివన్, బండి సురేష్, పుట్ట శ్రీకాంత్, కరుణాకర్, సాయి, శ్యాంబాబు, శిరీష రాణి, శ్రీనాథరెడ్డి, ఝాన్సీ, మమత, సుష్మ, రెడ్డి నర్సింగం, కర్ర సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నిమ్మనపల్లి బీజేపీ సర్పంచ్‌తో పాటు సర్పంచులు థడి సంతోష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాందారి రమేష్ కూడా పాల్గొని న్యాయవాదుల డిమాండ్‌కు సంఘీభావం ప్రకటించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 08:** పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 సంవత్సరాల మహిళ గత కొంతకాలంగా కడుపు కుడి వైపున తీవ్రమైన నొప్పితో బాధపడుతూ గ్లాడ్ బ్లాడర్‌లో 14 మిల్లీమీటర్ల స్టోన్ ఉన్నట్లు గుర్తించడంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. వైద్యులు ఆమెకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అధునాతన వైద్య సాంకేతికతను ఉపయోగించి లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సను లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, వైద్య బృందంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ రామం కీలకంగా పాల్గొన్నారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తికావడంతో రోగిణి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో వైద్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ఇలాంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విజయవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్యుల బృందాన్ని డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

# రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలౌ
### కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి...
### యూత్ కాంగ్రెస్ నేతల ఆగ్రహం
### పెద్దపల్లిలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం...



పెద్దపల్లి/**ఆకాంక్ష జనవరి 08:** ఏఐసీసీ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్ మాట్లాడుతూ, ఫామ్ హౌజ్‌ల్లో తిరుగుతూ రాజకీయాలు చేసే కేటీఆర్‌కు రాహుల్ గాంధీ ప్రతిభ, త్యాగాలు ఏమాత్రం అర్థం కావని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి పోయే కాలం వచ్చిందని, అందుకే నాయకులు మతి తప్పి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్నికల్లో ఓడించినా కూడా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని, ఒక జాతీయ పార్టీ అధినేతను, ఒక ముఖ్యమంత్రిని నోటికి వచ్చినట్లుగా మాట్లాడటం రాజకీయ సంస్కృతి కాదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే మట్టి మాఫియా, ఇసుక మాఫియా వంటి అక్రమ దందాలు జోరుగా సాగాయని ఆరోపించారు. నేరెళ్ల ఘటనలో దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఘనత కూడా కేటీఆర్‌కే దక్కుతుందని మండిపడ్డారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పక పోతే రానున్న రోజుల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని, రోడ్లపై తిరగనివ్వమని అవినాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రావణ్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు శివరామకృష్ణ, ఓదెల మండల అధ్యక్షుడు రాహుల్, మహేష్, రమేష్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్స్...

## ఆంజనేయులు కుటుంబానికి ?2.43 లక్షల ఆర్థిక సాయం...



నాగర్ కర్నూల్ జిల్లా **ఆకాంక్ష జనవరి 08:** నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు పిసిఉ1092 ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి జిల్లా పోలీసులు అండగా నిలిచారు. తోటి కానిస్టేబుల్స్ చొరవతో మొత్తం ?2,43,000 ఆర్థిక సహాయాన్ని సమకూర్చి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.గత నెల 19వ తేదీ అర్ధరాత్రి సమయంలో నేషనల్ హైవేఉ167పై ఆదిరాల గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆంజనేయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జిల్లా పోలీసు శాఖను తీవ్రంగా కలచివేసింది. విధి నిర్వహణలో ఉన్న సహోద్యోగి అకాల మరణంతో కలత చెందిన తోటి కానిస్టేబుల్స్ ఆయన కుటుంబానికి చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు.ఆంజనేయులు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసుల తరపున ఆయన తల్లి పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ ఏర్పాటు చేశారు. ఈ డిపాజిట్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి ?5,000 వడ్డీ వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో ఆ కుటుంబానికి స్థిరమైన ఆదాయం లభించేలా భద్రత కల్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్స్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. సహోద్యోగి కుటుంబానికి సహాయం చేయడంలో చూపిన ఐక్యత, మానవత్వం ప్రశంసనీయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు తల్లి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆమె కోరారు. "మీ రాక కోసం ఇంట్లో కుటుంబం ఎదురు చూస్తుంటుంది. ఆ విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనం నడపాలి. మీరు లేని లోటును మీ కుటుంబానికి ఎవ్వరూ తీర్చలేరు" అని ఆమె హృదయవిదారకంగా తెలిపారు. జిల్లాలో పనిచేసే ప్రతి పోలీసులో తన కుమారుడిని చూసుకుంటానని చెప్పడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.ఈ ఘటన పోలీసు శాఖలోని మానవ సంబంధాలు, పరస్పర సహకారం ఎంత బలంగా ఉన్నాయో మరోసారి చాటిచెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ...



మంథని/**ఆకాంక్ష జనవరి 08:** మంథని మండలంలోని కన్నాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి, గోదావరిఖని ఆధ్వర్యంలో గురువారం రోజున స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో సుమారు 40 వేల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, ప్రభుత్వం అందించే సహాయానికి తోడు వారి ఇతర విద్యా అవసరాలను తీర్చేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ వాసవి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కానుగంటి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం సాఫీగా సాగేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లయన్ కొమురవెల్లి రోహిత్ స్పాన్సర్‌గా వ్యవహరించగా, లయన్ కొమురవెల్లి రాహుల్, లయన్ కోదాటి ప్రవీణ్, లయన్ జై ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం లయన్స్ క్లబ్ ప్రతినిధులను పాఠశాల ఉపాధ్యాయ బృందం పైడిద్య రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, మధు ఘనంగా సన్మానించారు.

# నిరంతర కరెంట్ సరఫరా అందించాలి...

### ఇబ్బందులు ఉంటే తక్షణమే మరమ్మతులు చేపట్టాలి...

### ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08:** ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎనిమిదో వార్డులో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరెంటు సరఫరాలో చిన్నచిన్న సమస్యలు ఎదురైనప్పటికీ వాటిని వెంటనే పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రజల హక్కు అని పేర్కొంటూ, మరమ్మతులు అవసరమైన చోట ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.పట్టణ పరిధిలో వీధిదీపాలు పనిచేయక పోవడం, వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయని ఎమ్మెల్సీ ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సమస్యలను గుర్తించి వెంటనే నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సత్వర స్పందన ఉండాలని, క్షేత్రస్థాయిలో లైన్మెన్లు చురుగ్గా పనిచేయాలని తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా విద్యుత్ శాఖ పని చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ శ్రీధర్‌తో పాటు లైన్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ లైన్మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ ఓం నగర్‌లో ధనుర్మాసం ప్రత్యేక ఉత్సవాలు...

### ఈ నెల 11న కుడారై ప్రసాద ఉత్సవం, 13న గోదాదేవి కల్యాణోత్సవం...



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీ ఆదివారం కుడారై ప్రసాద ఉత్సవం, అలాగే ఈ నెల 13వ తేదీ మంగళవారం గోదాదేవిఉరంగనాయక స్వామివారి కల్యాణోత్సవం ఆలయ ఆవరణలో వైభవంగా జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమాలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్త విధానంలో నిర్వహించబడతాయని ఆయన పేర్కొన్నారు. ధనుర్మాసంలో జరిగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలు భక్తులకు విశేష ఫలితాలను అందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా గోదాదేవి కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక అలంకరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుందని చెప్పారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ఆలయ పూజారిని నేరుగా సంప్రదించవచ్చని, లేకపోతే 94417 40951 సెల్ నంబర్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని అజయ్ కుమార్ శర్మన్ విజ్ఞప్తి చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల అనుగ్రహాన్ని పొందాలని ఆయన కోరారు.

# పాలెం బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఆహ్వానం...



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 08:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని ప్రసిద్ధ పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డిలను ఆలయ ధర్మకర్త మనసాని విష్ణుమూర్తి, ఈవో రంగారావులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు శాలువాలతో ఘనంగా సన్మానించి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం ఆలయ విశిష్టతను



వివరించిన ధర్మకర్త మనసాని విష్ణుమూర్తి, పాలెం వెంకటేశ్వర స్వామి దేవాలయం రెండవ తిరుపతిగా పేరుగాంచిందని, అనేక ఏళ్లుగా భక్తుల విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు.ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక హోమాలు, నిత్య పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కీజర్ పోతుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి...

### చలో ఇందిరాపార్క్ మహాధర్నాకు పిలుపు...



నాగర్‌కర్నూల్ టౌన్**ఆకాంక్ష జనవరి 08:** మలి విడత తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి, డప్పు సంకనేసుకుని రాత్రింబవళ్లు ఉద్యమ గీతాలతో పల్లెపల్లెనా తిరుగుతూ ప్రజలను ఏకం చేసిన ఉద్యమ కళాకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఊరు వాడా ఉద్యమ స్వరాలు మోగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన కళాకారుల సేవలు మరచిపోవడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కొద్దిమందికే ఉద్యోగాలు ఇచ్చి మిగిలిన వారిని విస్మరించిన గత ప్రభుత్వం కాలయాపన చేసి తప్పించుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టుకుని మిగిలిన తెలంగాణ ఉద్యమ కళాకారులందరికీ వెంటనే ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆ డిమాండ్ నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరుద్యోగ ఉద్యమ కళాకారుల మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా బిజినపల్లి మండలంలో జరిగిన సమావేశంలో ప్రముఖ బహుజన నాయకులు ఎం. మహేందర్, జి. వెంకటయ్యతో పాటు ఉద్యమ కళాకారులు శ్రావణ్ కుమార్, కాశీ దాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులు కన్న కలను నిజం చేసిన ఉద్యమ కళాకారులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుందని సమావేశంలో నేతలు స్పష్టం చేశారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల చైతన్యమే కీలకం...డాక్టర్ రఫీక్



నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 08:** ప్రజలను చైతన్యం చేసి సరైన అవగాహన కల్పించడం ద్వారా క్షయ (టీబీ) వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కార్వంగా గ్రామంలో గురువారం నిర్వహించిన క్షయ వ్యాధి గుర్తింపు శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షయ వ్యాధి గుర్తింపు శిబిరాలు నిర్వహించడం హర్షించదగ్గ పరిణామమని డాక్టర్ రఫీక్ పేర్కొన్నారు. శిబిరానికి హాజరైన వ్యాధి అనుమానితుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని అవసరమైన పరీక్షలు నిర్వహించారు. క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు, మందులను సకాలంలో వినియోగించుకుంటే వ్యాధిని సత్వరమే నియంత్రించవచ్చని ఆయన స్పష్టం చేశారు.వ్యాధులను ఎదుర్కొనే శక్తి తగ్గిన వ్యక్తుల్లో క్షయ వ్యాధి వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంటుందని డాక్టర్ రఫీక్ హెచ్చరించారు. ముఖ్యంగా చక్కెర వ్యాధి, బీపీ, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్, ఎయిడ్స్, లివర్ సంబంధ వ్యాధులు ఉన్నవారికి టీబీ సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఒక క్షయ వ్యాధిగ్రస్తుని ద్వారా 10 నుంచి 15 మందికి వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వివరించారు.క్షయ వ్యాధి పట్ల సమాజంలో అవగాహన పెంపొందిస్తే వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీ రిపోర్టింగ్ అధికారి మినహాజ్, టీబీ సూపర్వైజర్ శ్రీనివాసులు, భవిష్య భారత్ మేనేజర్ సజ్జదలి, ఎంఎల్హెచ్‌పీ అలివేలు, ఏఎన్ఎం ఇందిర, రేడియో గ్రాఫర్లు ఆమన్, చందు తదితరులు పాల్గొన్నారు.



# బిజినేపల్లి తాండాలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి...





నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 08:** బిజినేపల్లి మండల కేంద్రంలోని 14వ వార్డు పరిధిలో గల తాండాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. తాండాలోని మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వారు, స్థానికులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలోని ప్రతి వీధిని పరిశీలించిన పాలకవర్గ సభ్యులు పారిశుధ్య పనుల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ పనితీరు, త్రాగునీటి సరఫరా విధానాన్ని నిశితంగా పరిశీలించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ముఖ్యంగా డ్రైనేజీ పూడికతీత, వీధి దీపాల ఏర్పాటు, వేసవిలో తాగునీటి ఎద్దడి వంటి అంశాలపై వివరాలు సేకరించారు. తాండా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, స్థానికుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పాలకవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరిచి, జీవన ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు, ఉపసర్పంచ్ గడ్డమీది మహేష్, వార్డు సభ్యులు ఆలూరి గంగాధర్, పాత్లవత్ పాండు, ప్రజా ప్రతినిధులు కంపిల్ల మల్లయ్య, జాజాల ఆంజనేయులు, ఇరుగంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ గ్రామపంచాయతీకి డెడ్‌బాడీ ఫ్రీజర్ అందజేత...

### గ్రామానికి సేవ చేయడమే లక్ష్యం...

### మాజీ ఎంపీపీ దీపిక సుదర్శన్...



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 08:** మిడ్జిల్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాజీ ఎంపీపీ బరిగెల దీపిక సుదర్శన్ డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. స్థానిక ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, తన తండ్రి స్వర్గీయ బరిగెల బాలయ్య గారి జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ హైమావతి బాల్ రెడ్డి, వార్డు సభ్యులు బత్తుల రమేష్, గుల్ల శ్రీశైలం ముదిరాజ్, శ్రీలత ప్రభుదాస్, మంజుల, వరుణ్ రాజ్‌మాజీ, ఉపసర్పంచ్ పద్మ మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు ఎలుగొండ రాధారెడ్డి, గొల్ల జంగయ్య, దానయ్యతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ జడ్పీటీసీ హైమావతి బాల్ రెడ్డి, సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా గ్రామాభివృద్ధిపై చిత్తశుద్ధితో సేవ చేయాలన్న ఉద్దేశంతో డెడ్‌బాడీ ఫ్రీజర్ అందించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం మాజీ ఎంపీపీ దీపిక సుదర్శన్ మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, అయితే ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మిడ్జిల్ గ్రామానికి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామానికి వైకుంఠ రథం అందజేసే దిశగా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ దీపిక సుదర్శన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిచేందుకు చర్యలు తీసుకోవాలి...

### సచివాలయంలో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** సెంట్రలైజ్డ్ కిచెన్స్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో విద్యా శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ శేషాద్రి, స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా, ఉన్నతవిద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఇందుకు ప్రతీ రెండు నియోజకవర్గాలకు ఒక సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. సోలార్ కిచెన్ లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని , ఇందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

### తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా

# ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం...

### రవాణా మంత్రుల వార్షిక సమావేశానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్...



న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 08:** తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నట్లు.. మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. న్యూఢిల్లీలో గురువారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రుల వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. ఈవీ పాలసీ తీసుకొచ్చిన కొత్తలో తెలంగాణలో కేవలం 4,376 ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేవని.. కానీ 2025 ఏడాదిలో ఆ సంఖ్య 2,58,325కు పెరిగినట్టు మంత్రి చెప్పారు. తెలంగాణలో 2024లో కొత్త స్క్రాప్ పాలసీని ప్రకటించాం. పాత వాహనాలను స్క్రాప్ చేస్తే.. ట్యాక్స్ తగ్గింపు, పెనాల్టీ రద్దు వంటి ప్రోత్సాహకాలను ప్రకటించాం. అలాగే.. 15 సంవత్సరాలు దాటిన ప్రభుత్వం వాహనాలను కచ్చితంగా స్క్రాప్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ విధించి.. స్క్రాప్ చేయడానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను మరింత కఠినతరం చేశాం. ఈ ప్రక్రియలో భాగంగానే 37 ఆటోమేటెట్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. వీటి ద్వారా ఫిట్‌నెస్ లేని వాహనాలను నిలిపివేస్తున్నాం. రోడ్ సేఫ్టీని పెంచి.. కాలుష్యాన్ని తగ్గిస్తున్నా మన్నారు.. డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసే విధానాన్ని కూడా మరింత మరింత కఠినతరం చేస్తున్నాం. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. మాన్యువల్ సిస్టమ్‌ను తగ్గించి.. కెమెరాలు, సెన్సార్లు, ఏఐ ద్వారా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. అలాగే.. ప్రజల భద్రత దృష్ట్యా.. వెహికిల్ లొకేషన్ ట్రాకింగ్ పరికరాలను ప్రజా రవాణా వాహనాలకు అమర్చి.. వాటిని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి.. మానిటర్ చేస్తున్నాం. డ్రైవింగ్ లెసెన్స్‌లకు సంబంధించి.. సారథి-ఎన్ఐసీ అప్లికేషన్‌ను అమలు చేస్తున్నాం. వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి.. వాహన్-ఎన్ఐసీ అప్లికేషన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం. అలాగే.. ఎలక్ట్రిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ విధానాలను అమలు చేస్తున్నాం. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో వరల్డ్ క్లాస్ ట్రాన్స్‌పోర్ట్ అకాడమీ, మరో 2 ఐడీటీఆర్ సెంటర్ల ఏర్పాటు, ట్రక్ టర్మినల్, పార్కింగ్ యార్డుల అభివృద్ధి, హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్టాండ్ల నిర్మాణం, పాస్‌పోర్ట్ ఆఫీసుల తరహాలో.. ఆర్టీఓ కార్యాలయాలను ఆధునీకీకరణ చేస్తాం. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు.. ఉన్నతాధికారులు వికాస్ రాజ్, కే.ఇలంబర్తి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖర్చుతో చేయ వలసిన పనులకు అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నారు....

### మీ సమస్య - మా బాధ్యత, కార్యక్రమం లో ప్రజల ఆవేదన....




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజల కోసం తలపెట్టిన కార్యక్రమంలో భాగముగా భారత రాష్ట్ర సమితి నాయకులకు బుధవారం రోజు రాత్రి వరకూ కిర్రా ఎంక్లేవ్, హ్యాపీ హోం కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలు వారి వారి సమస్యలు వెల్లిబుచ్చారు.మురుగు నీటి పారుదల పైపులు, త్రాగు నీళ్ల పైపు లైన్లు వగైరా ప్రజా అవసరాలు తీర్చే పనులు మొత్తంగా ప్రభుత్వ ఖర్చుతో చేయ వలసి ఉండగా కొంతమంది స్థానిక నాయకులు అధికారులకు తెలిసో తెలియకో డబ్బులు వసూలు చేస్తుండడం, డబ్బులు ఇవ్వని వారిని వేదించడం జరిగిన దరిమిలా అల్లాపూర్ రోడ్ లో డాలర్ హిల్స్ కిర్రా కాలనీ వైపు ఉండే నివసితులకు మంచి నీటి సరఫరా లైను మురుగు నీటి సరఫరా లైన్లు వేయని కారణంగా వీటి కోసం తరచూ రోడ్డు తవ్వి అవతల పక్క నుండి కనెక్షన్ తీసుకోవలసి వస్తుందని ఆవేదక్న వ్యక్తం చేసారు.కిర్రా కాలనీ కమాన్ మరియు పాషా కాలనీ క్రాస్ వద్ద నాణ్యత పాటించని డ్రైనేజీ లైన్ నిర్మాణం చేసిన కారణంగా ఆ ప్రాంతంలో రోడ్డు గుంతలు పడడం మరియు స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా ఈ ప్రాంతంలో తరచూ ఆక్సిడెంట్స్ జరుగు తున్నాయని స్థానికులు వాపోయారు. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు గురించి గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖం ఊది నట్లుగా ఉందన్నరు.పగలు మొత్తంగా కాయా కష్టం చేసి అలసి పోయి నిద్రావస్థలో ఉన్న అర్ధ రాత్రి సమయాన త్రాగు నీరు సరఫరా అవుతున్న దరిమిలా అవస్థల పాలు అవుతున్నామని, రాత్రి సరఫరాకు బదులు ఉదయం పెందరలే వదిలితే బాగుంటుందనీ అభిప్రాయపడ్డారు.ప్రజలు కట్టిన టాక్స్ తో ప్రజా పనులు నిర్వహించాల్సి ఉండంగా ప్రజా పనుల కోసం నాయకులమని చెప్పుకునేవారు ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసే విధానాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనళిని, బిందు, కృపాకర్, ఆశ్ఫాక్ అలీ, బాలాజీ, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి గా ప్రణయ్ కుమార్...



హైద్రాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా విద్యానగర్ విద్యార్థి మాధ ప్రణయ్ కుమార్ ఎన్నికయ్యారు. ఈనెల 3,4,5 తేదీల లో శంషాబాద్ లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షులు డా రావల కృష్ణ సార్ నూతన కార్యవ ర్గంను ప్రకటించగా,విద్యానగర్ నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రణయ్ కుమార్ ,అంజన్ ,మమత దక్కింది. ప్రణయ్ కుమార్ గతంలో మ్యారెడపల్లి మరియు ఖైరతాబాద్ నగర కార్యదర్శిగా, పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో, వి ద్యార్థులలో జాతీయవాదం పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు యువజన నాయకులు పలువురు అభినందనలు తెలిపారు.

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా

# కలిసిన దాసరి మనోహర్ రెడ్డి...



పెద్దపల్లి టౌన్/**ఆకాంక్ష జనవరి 08:** పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి మనోహర్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని నంది నగర్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేటీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ నివాసానికి చేరుకున్న దాసరి మనోహర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేటీఆర్ దాసరిని సాదరంగా ఆహ్వానించి యోగక్షమాలు తెలుసుకున్నారు. పరస్పర ఆత్మీయతతో సాగిన ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. శుభాకాంక్షల అనంతరం ఇరువురు నేతలు కొద్దిసేపు ఏకాంతంగా చర్చలు జరిపారు. ముఖ్యంగా పెద్దపల్లి నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, కేడర్‌ను సమగ్రంగా కాపాడుకునే అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలని, కార్యకర్తలకు అండగా నిలవాలని కేటీఆర్ ఈ సందర్భంగా సూచించినట్లు తెలిసింది. నియోజక వర్గంలో పార్టీని క్షత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరంపై కేటీఆర్ దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారులో బాలికపై ఎస్ఐ, జర్నలిస్టు, యూట్యూబర్ రేప్...



లక్నో/**ఆకాంక్ష జనవరి 08:** మైనర్ బాలికను కారులో కిడ్నాప్ చేశారు. అనంతరం కారులో బాలికపై ఎస్ఐ, యూట్యూబర్, జర్నలిస్టు సామూహిక అత్యాచారం చేశారు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం కాన్పూర్‌లో జరిగింది. బాధితురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... 14 ఏళ్ల బాలిక ఇంటి నుంచి సచేండి రైల్వే స్టేషన్ సమీపంలోకి వచ్చింది. కారులో ఇద్దరు వ్యక్తులు బాలికను కిడ్నాప్ చేశారు. వెంటనే ఆమె సోదరుడు గమనించి కుటుంబ సభ్యులకు చెప్పాడు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో చేశారు. పోలీసులు పట్టించుకోలేదు. కారులోనే బాలికపై ఎస్ఐ, జర్నలిస్టు, యూట్యూబర్ గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. రెండు గంటల తరువాత ఇంటికి సమీపంలో బాలికను వదిలేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా కావడంతో ఉన్నతాధికారి త్రిపాఠి వెంటనే స్పందించారు. నిందితులపై గ్యాంగ్ రేప్, పోక్సో యాక్టుతో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. జర్నలిస్ట్ శివభరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఎస్ఐ కూడా అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్ లో పట్టుబడ్డ

## రూ.1.2 కోట్ల విలువైన చైనా మాంజా....

### 143 మందిపై పాటు కేసులు నమోదు.. హైదరాబాద్ సిపి సజ్జనార్...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** చైనా మాంజాపై కేంద్రం నిషేధం విధించిందని హైదరాబాద్ సిపి సజ్జనార్ తెలిపారు. కొన్ని ఈ కామర్స్ సైట్లకు నోటీసులు ఇచ్చామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అక్రమంగా నిల్వ చేసి చైనా మాంజాను విక్రయిస్తున్నారని, చైనా మాంజాకు గాజు పెంకులు, మెటలిక్ కోటింగ్ చేస్తారని తెలియజేశారు. గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో భారీగా మాంజా స్వాధీనం చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో భారీగా చైనా మాంజా పట్టుకున్నామని, రూ.1.2 కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నామన్నారు. చైనా మాంజా అమ్ముతున్న 143 మందిపై నమోదు చేయడంతో పాటు కేసులు నమోదు చేశామన్నారు. ఢిల్లీ, సూరత్, మహారాష్ట్ర నుంచి చైనా మాంజాను తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నారని తెలిపారు.

## సాగునీటి విషయంలో రాష్ట్రాన్ని

## బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయి...

### కేంద్రమంత్రి బండి సంజయ్...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** సాగునీటి విషయంలో రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నదీ జలాల విషయంలో రాష్ట్ర వాటాను కాంగ్రెస్ వాడుకోలేదని, కృష్ణా జలాల అంశంలో ప్రజలను మాజీ సిఎం కెసిఆర్ పదేపదే మోసం చేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటాను పూర్తిగా వాడుకోలేదని, తెలంగాణకు నీటి అవసరం ఉన్నప్పటికీ వాడుకోలేదని తెలియజేశారు. కాంగ్రెస్, కెసిఆర్ చేసిన మోసాలు చూస్తే తనకు ఆశ్చర్యం వేసిందని, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టిఎంసిలు రావాలని బండి సూచించారు. 571 టిఎంసిలు రావాల్సి ఉంటే.. 299 టిఎంసిలకే కెసిఆర్ ఒప్పుకున్నారని, 299 టిఎంసిలకు కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు ఒప్పుకుంది? అని ప్రశ్నించారు. రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం పరిస్థితి ఏమైందని అందరికీ తెలిసిందేనని అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక పాలమూరు ప్రాజెక్టు పేరుతో దోపిడీకి తెరలేపారని, పాలమూరు ప్రాజెక్టులో కాలువల నిర్మాణం, లిఫ్టుల పేరుతో వ్యయం అంచనాలు పెంచారని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమాలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బయటపడుతోందని, అక్రమాలను ఎవరు బయటపెట్టినా బిజెపి అండగా ఉంటుందని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఓటమితో కుంగిపోనూ ప్రజాసేవలో ఏమాత్రం తగ్గేది లేదు...

### మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి స్పష్టం...



రామగిరి/**ఆకాంక్ష జనవరి 08:** పంచాయతీ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ప్రజాసేవలో మాత్రం వెనుకడుగు వేయబోమని పన్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి స్పష్టం చేశారు. తనను నమ్మి ఓటు వేసి గెలుపు అంచుల వరకు తీసుకెళ్లిన ప్రతి ఒక్క ఓటరికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పన్నూర్ గ్రామ పంచాయతీలో తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తించి మద్దతుగా నిలిచిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గెలుపు ఓటములు రాజకీయాల్లో సహజమని, ఓటమితో కుంగిపోకుండా ఎప్పటిలాగే ప్రజాసేవలో కొనసాగుతామని స్పష్టం చేశారు. తమ వెంట నడిచిన కార్యకర్తలు, మద్దతుదారులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా తమ వెన్నంటే ఉంటామని భరోసా ఇచ్చారు. గత ఐదేళ్ల పాలనలో పన్నూర్ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, మినరల్ వాటర్ సప్లై షెడ్, గ్రంథలయ షెడ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు సీసీ రోడ్లు, మురుగు నీరు నిలవకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు. గ్రామం చీకటిగా ఉందనే ఫిర్యాదుల నేపథ్యంలో కొత్త సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే పోచమ్మ ఆలయం వద్దకు రోడ్డు సౌకర్యం కల్పించడం, గ్రామ స్మశాన వాటిక అభివృద్ధి, శివరాం నగర్‌లో రింగ్ రోడ్డు మరియు కొత్త కరెంట్ లైన్ల ఏర్పాటు, గ్రామంలో ఎక్కడా లేని విధంగా 20 అడుగుల వెడల్పు రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న చిన్న గల్లీలను వెడల్పు చేసి రోడ్లుగా మార్చామని చెప్పారు. ఇన్ని అభివృద్ధి పనులు చేసినప్పటికీ తమకు ఎందుకు ఓటు వేయలేకపోయారో ప్రజలు ఒకసారి ఆలోచించాలని ఆమె కోరారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయని, కానీ గ్రామ అభివృద్ధి చేసిన వారిని గుర్తించడం ప్రజల బాధ్యత అని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కూడా పన్నూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తామని మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి స్పష్టం చేశారు.

# గద్వాల్ జిల్లాలో జౌళి శాఖ ఏడి గోవిందయ్య అరాచకాలు ...

### జోగులంబ గద్వాల జిల్లా బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** గద్వాల్ జిల్లాలో జౌళి శాఖ ఏడి గోవిందయ్య అరాచకాలు అంతా ఇంత కాదని, చేనేత కార్మికుల పాలిట శాపంగా మారారని జోగులంబ గద్వాల జిల్లా బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ ఆరోపించారు.. హైదరాబాద్ లో ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూగద్వాల జిల్లా అనగానే చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు... అలాంటి జిల్లాలో చేనేత ఏడి గోవిందయ్య చేనేత కార్మికుల రక్తం తాగుతూ వారి కష్టాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను అభివృద్ధిపరిచే దిశగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన లబ్ధి పొందాల్సిన వారు పైకం చెల్లించండి లబ్ధి పొందే పరిస్థితులు నేడు లేవు. కొత్త జియో ట్యాగులు నమోదు చేయాలన్న మన ఏడి గోవిందయ్య 3000 పైకం చెల్లించాల్సిందే.... నేత కార్మికుడు చనిపోతే ఆ కుటుంబానికి భరోసాని ఇవ్వాలని సంకల్పంతో చేనేత భీమా పథకాన్ని ప్రవేశపెడితే చనిపోయిన వారిపై కూడా ఐదు లక్షల భీమా రావాలంటే 50,000 పైకం తప్పదు... కుటుంబ సభ్యులకు ప్రభుత్వము అందించే సహకారాన్ని కూడా లంచం యొక్క మాత్రం తప్పడం లేదు....త్రిఫ్ట్ పండు ద్వారా చేనేత కార్మికుల గ్రూపుగా ఏర్పడి ఆర్డి కట్టుకుని కుటుంబ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచుకోవడమే లక్ష్యంగా చేనేత కార్మికుడు కట్టిన నగదు కంటే రెండింతలు పెంచుతూ అందించే పథకం పేరుతో చేనేత కార్మికులకు పథకాన్ని అమలు చేస్తే ఆ వచ్చిన ఆర్డినగదు చెక్కు అందాలంటే కూడా 5000 రూపాయల నగదు తో చెయ్ తడపాల్సిందే నన్నారు. చేనేత కార్మికులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కేంద్రంలో ఉన్న జౌళి శాఖ కేంద్రానికి వెళితే ఏడి గోవిందయ్య అనే సంప్రదించాలంటే టేబుల్ కింద చేయి పెడుతూ చేతికి ఎంత వస్తే అంత ఇవ్వాల్సిందే అనే రూల్ తప్పనిసరి.... చేనేత రుణమాఫీలో పేరు రాకపోతే ఆ పేరు చేర్చుటకు 5000 రూపాయలు ప్రత్యేకంగా తీసుకుంటూ చేనేత రుణమాఫీ లిస్టులో పేరు నమోదు చేస్తున్నారు ఈ ప్రక్రియ ఈయన స్వతహాగా పేర్లను తొలగిస్తూ, మీకు మాఫీ రాదని భయంతో ఐదు వేలు వసూలు చేసే ప్రక్రియను సహ ఉద్యోగులతో చేనేత కార్మికులతో లంచం తీసుకుంటున్నారు. నిన్న కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తూ జాకెట్ మిషన్ పంపిణీ అమలు చేసిన దాని పంపిణీ చేయడం కూడా 100 రూపాయల వసూలు చేస్తున్నారు.... గద్వాల జిల్లాకు పేరుగాంచిన చేనేత కార్మికులకు కడుపు కొడుతూ వారి రక్తాన్ని తాగుతున్న చేనేత ఉన్నత అధికారులు ఏడి గోవిందయ్య గారిపై చర్యలు మాత్రం శూన్య మన్నారు. జిల్లా కలెక్టర్ ఏడి గోవిందయ్య పై చర్యలు తీసుకోకుంటే ఆయన చేస్తున్న అరాచకాలపై చేనేత కార్మికులతో నిరసనలు తప్పవని....కలెక్టర్ చొరవతో ఏడి గోవిందయ్య పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి... లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేసే చూపేడతామనీ జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కేకే యల్లప్ప మాస్టర్ వీ వర్స్ మరియు మైలే రమేష్ మోటార్ వైన్డింగ్ పాల్గొన్నారు.

# బిఎం బిర్లా సైన్స్ సమాజం కోసం పనిచేయడమే లక్ష్యంగా కృషిచేస్తుంది...

### మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** బిఎం బిర్లా సైన్స్ సమాజం కోసం ఆలోచించడం.. పనిచేయడమే లక్ష్యంగా కృషిచేస్తుందని మాజీ భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. తెలుగు పత్రికారంగంలో విప్లవాన్ని సృష్టించిన రామోజీరావు ఒక ధ్రువతార అని కొనియాడారు. బిఎం బిర్లా సైన్స్ సెంటర్లో ల్యాబ్ టూ సొసైటీ రోల్ ఆఫ్ సైన్స్ కమ్యూనికేషన్ బిన్ బిల్డింగ్ వీబీ-20 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాస్త్రీయ అంశాలకు ప్రముఖ స్థానం కల్పిస్తున్నారని, తెలుగు పాఠకులకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించాలని రామోజీరావు తాపత్రయపడ్డారని తెలియజేశారు. శాస్త్రవిజ్ఞానాన్ని నాలుగు గోడల మధ్య ఆగిపోకూడదని.. ప్రజలకు చేరాలని అన్నారు. శాస్త్రవిజ్ఞానం ప్రజల ముంగిట చేరాలని.. ఆదరణ, అవగాహన పెరగాలని.. సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఉత్సుకతను పెంచాలని సూచించారు. శాస్త్రీయ జ్ఞానాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చేరవేయాలని, సమాజంలో శాస్త్ర సాంకేతికతపై నమ్మకాన్ని పెంపొందించడం మరింత అవసరమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. క్లిష్టమైన సైన్స్ అంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా బిఎం బిర్లా సైన్స్ సెంటర్లో జ్ఞాననేత్రం శీర్షికను ప్రచురిస్తున్నారని కొనియాడారు. సైన్స్ పట్ల ఎంత ఆదరణ పెంచగలిగితే.. సైన్స్ లో దేశం అంత ముందుంటుందని, మానవ జీవన నాణ్యత పెంచడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర కీలకమని అన్నారు. ఎంఎస్. స్వామినాథన్ కృషి వల్లే ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించిందని, హరిత విప్లవం వల్ల వ్యవసాయరంగంలో కీలక పురోగతి సాధించామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలను దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని మనకు బదిలీ చేసేందుకు పాశ్చాత్య దేశాలు నిరాకరించాయని, స్వదేశీ పరిజ్ఞానంతోనే తక్కువ ఖర్చుతో కలాం, విక్రమ్ సారాభాయ్ ఉపగ్రహాలు, క్షపణులు తయారు చేశారని ప్రశంసించారు. ప్రస్తుతం ఉపగ్రహాలు, క్షపణులు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుందని కొనియాడారు. శాస్త్ర విజ్ఞానంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉండాలనేది మన లక్ష్యం కావాలని, ఒకప్పుడు భారత్ విశ్వగురుగా ఉండేదని.. జ్ఞానం సంపాదించుకునేందుకు విదేశాల నుంచి వచ్చేవారని అన్నారు. విదేశాల నుంచి నలంద, తక్షశిల, విక్రమశిల వర్సిటీలకు వచ్చేవారని, కొంతమంది దురాక్రమణ వల్ల ప్రముఖ విశ్వవిద్యాలయాలు నాశనమయ్యాయని వెంకయ్యనాయుడు తెలియజేశారు

# స్థానిక సమస్యలపై పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం...

### వరంగల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం....

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు..



వరంగల్/**ఆకాంక్ష జనవరి 08:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గురువారం వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలోఆయన మాట్లాడారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది నా మొదటి అధికారిక పర్యటన కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. వరంగల్‌లో భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించడం ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. వరంగల్‌లో అనేక స్థానిక సమస్యలు ఉన్నాయి. గతంలో బీఆర్ఎస్ సర్కారు "స్లమ్ ఫ్రీ సిటీ"గా మార్చుతామని హామీ ఇచ్చినప్పటికీ, ఏ పనీ జరగలేదు. వానకాలంలో చాలా ప్రాంతాల్లో వరదల కారణంగా ఇండ్లు మునిగిపోవడం వంటి పరిస్థితులు మనం చూశాం. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ, స్థానిక సమస్యలపై పట్టించుకోలేదు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, మాస్టర్ ప్లాన్ అమలు, వందల కోట్ల ప్రత్యేక నిధుల హామీలు అంటూ ప్రకటించినా ఏ ఒక్కటీ సాకారం కాలేదు. బిజెపి నుంచి ఈ ప్రాంతానికి ఒక్క ఎంపీ గాని, ఎమ్మెల్యే గాని లేకపోయినా, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ. 2 వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసి, వరంగల్ అభివృద్ధికి కృషి చేసింది. ఇంకా, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీని ఆధునికంగా నిర్మించడం, భద్రకాళి చెరువు, పద్మాక్ష ఆలయం, వేయిస్తంభాల గుడి అభివృద్ధి- ఇలా కేంద్రం సహకారంతోనే సాధ్యమయ్యాయి. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, దీని వల్ల వరంగల్‌కు రెండవ కమర్షియల్ ఎయిర్ కనెక్టివిటీ, ప్రయాణ సౌకర్యం, వ్యాపార-పారిశ్రామిక అవకాశాల విస్తరణ సాధ్యమవుతుంది. స్మార్ట్ సిటీ, హృదయ్, అమృత్, రూర్బన్ పథకాల ద్వారా వేలకోట్ల నిధులు వరంగల్ అభివృద్ధికి కేటాయించడం జరిగింది. ములుగు సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ కూడా కేంద్రం మంజూరుచేసింది. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు. రైతులు రుణమాఫీ పొందలేకపోయారు, విద్యార్థులు ఉద్యోగాలు పొందలేదు, విద్యా సంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ లోనే ఉన్నాయి. ఇవేమీ పరిష్కరించబడలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల పేర్లతో ప్రజాధనాన్ని దోచుకుంది. రెండేళ్ల క్రితం ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు విషయాన్నే మర్చిపోయింది. గతంలో ఉల్లిగడ్డ దామెరలో నేను రచ్చబండ కార్యక్రమం నిర్వహించినప్పుడు రైతులు ఎంతో ఆవేదనతో నాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒక్కో రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారని, కానీ ఇప్పటివరకు సరిగ్గా రుణమాఫీ జరగలేదని రైతులు స్పష్టంగా తెలిపారు. అలాగే రైతుభరోసా కింద రూ.15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ వాగ్దానం కూడా నెరవేరలేదు. విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, 35 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటోంది. కానీ వారు చెప్పే నియామక పరీక్షలు, ఉద్యోగాల అంశాలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని అందరికీ తెలుసు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదు. రైతులు, యువత, పేదలు, మధ్యతరగతి-అందరూ మోసపోయారు. ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు సహా ఇతర ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని కేవలం తమ కుటుంబ ప్రయోజనాల కోసం దోచుకుంది. ప్రజలకు చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే, పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలంగాణ ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారు. ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో, అక్కడ వాటిని అమ్మడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా మారింది. ఏ భూమిని ఎంత కమిషన్‌తో, ఏ కాంట్రాక్టర్‌కు అప్పగించాలన్నదానిపైనే వారి దృష్టి ఉంది. అందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కమిషన్ల, కాంట్రాక్టర్ల ప్రభుత్వంగా మారింది. ఇక మరోవైపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీని తీసుకువచ్చి, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ హిల్ట్ పాలసీ ద్వారా 22 పారిశ్రామిక వాడలను అన్యాక్రాంతం చేయాలనే ఆలోచనలో ఉంది. పరిశ్రమలను మూసివేసి, పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలన్న దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీల అవినీతి, దోపిడీ వల్ల రాష్ట్రం వెనక్కి నెట్టబడుతోంది. ఈ అవినీతికి చెక్ పెట్టాలంటే, నిజమైన అభివృద్ధిని తీసుకురావాలంటే భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నాను. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మున్సిపాలిటీల స్వరూపాన్ని పూర్తిగా మార్చి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలతో అద్భుతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నాను. ఇటీవల గ్రామపంచాయతీల్లో ప్రజలు బిజెపికి ఇచ్చిన ఆదరణను కొనసాగిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా మరింత బలంగా బిజెపిని గెలిపించాలని కోరుతున్నాను. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బిజెపిని అత్యధిక సీట్లలో గెలిపిస్తే, నేను తప్పకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారితో మాట్లాడి, తెలంగాణను అభివృద్ధి మార్గంలో వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు..

# ఫోన్ మాట్లాడిందన్న అనుమానంతో వేధింపులు....

### వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకి యువతి ఆత్మహత్య...





హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 08:** ప్రేమ పేరుతో మొదలైన అనుమానాలు చివరకు ఓ యువతి ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. తరచూ ఫోన్‌లో మాట్లాడుతున్నావంటూ ప్రియుడు వేధించడంతో మనస్థాపానికి గురైన యువతి ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగోల్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన ఐశ్వర్య (19) తన సోదరుడు అరవింద్‌తో కలిసి బండ్లగూడ సమీపంలోని తట్టిఅన్నారం వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తోంది. ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. సూర్యాపేట జిల్లాకు చెందిన ఆమె బంధువు మహేష్ అలియాస్ ఆనంద్ (23) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ హస్తినాపురంలో నివసిస్తున్నాడు. బంధుత్వం కారణంగా పలుమార్లు ఐశ్వర్య ఇంటికి వచ్చిన ఆనంద్, క్రమంగా ఆమెతో సన్నిహితంగా మారాడు. పరిచయం ప్రేమగా మారడంతో పెళ్లి చేసుకుంటానని చెప్పిన ఆనంద్, ఐశ్వర్యపై ఒత్తిడి తీసుకొచ్చాడు. మొదట ఆమె తల్లిదండ్రులు ఈ వివాహానికి నిరాకరించినప్పటికీ, వారిని ఒప్పించి పెళ్లి చేసుకుంటానని ఆనంద్ హామీ ఇవ్వడంతో ఐశ్వర్య కూడా వివాహానికి అంగీకరించింది. అయితే ఐశ్వర్య తరచూ ఇతరులతో ఫోన్‌లో మాట్లాడుతుందని అనుమానంతో ఆనంద్ ఆమెను వేధించటం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో జనవరి 5న హౌసింగ్ బోర్డు కాలనీలోని ఓ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ఇద్దరూ కలుసుకొని మాట్లాడుకున్నారు. ఫోన్‌లో ఎవరితో మాట్లాడుతున్నావని ఆనంద్ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తీవ్ర మనోవేదనకు గురైన ఐశ్వర్య వెంటనే ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి కిందకు దూకింది. తీవ్రంగా గాయపడిన ఆమెను వెంటనే నాగోల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆనంద్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు సంఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనుమానం, వేధింపులే ఈ విషాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com